ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 22, జూలై 2025 16 పేజీలు



భారీ వర్షాల వల్ల ఏ ప్రమాదం జరగకుండా చూడాలి

పిడుగుపాటు వల్ల మానవ, పశువు ప్రాణ నష్టం కల్గకుండా చర్యలు

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు

ఎరువుల డీలర్ల దగ్గర ఉన్న స్టాక్ వివరాలు నోటీస్ బోర్డు పై నమోదు చేయాలి

నూతన రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు

సాగు నీరు వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, కార్డుల పంపిణీ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించిన సీఎం


# 25 నుంచి ఆగస్టు 10 వరకు రేషన్ కార్డుల పంపిణీ

## సీఎం రేవంత్‌రెడ్డి

**ఖమ్మం బ్యూరో జూలై 21: ప్రభాతవార్త**

జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు మండల కేంద్రాలలో రేషన్ కార్డుల పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం వానాకాలం సాగు, భారీ వర్షాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రేషన్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహా, వివేక్ వెంకటస్వామి, వాకాటి శ్రీహరి, సీతక్క శ్రీధర్ బాబు , సీఎం సలహా దారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు తో కలిసి హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ..డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి బోనకల్ రైతు వేదిక నుండి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఏడాది ఖమ్మం జిల్లాలో మూడు గంటల వ్యవధిలో 39 సెంటీ మీటర్ల భారీ వర్షం పడిందని, ప్రస్తుతం కూడా అటువంటి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ కలెక్టర్ లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సాగు పనులు సజావుగా జరిగేందుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచడం,

2 లో..



2 లో..

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను.. సద్వినియోగం చేసుకోండి

ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇల్లులు అందిస్తాం

దళిత బంధు యూనిట్లు ద్వారా ఆర్థికంగా ఎదగాలి

పెండింగ్ లో రెండోవ దఫా దళిత యూనిట్ల అమోంట్ త్వరలోనే ఇస్తాం



**చింతకాని ప్రభాతవార్త జూలై 21**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కొనియాడారు మండల పరిధిలోని గాంధీనగర్ కాలనీ, ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ, నూతన పంచాయతీ భవనం ప్రారంభోత్సవం.. చింతకానిలో పెండింగ్లో ఉన్న దళిత బంధు చెక్కులను దళితులకు సోమవారం అందజేశారు ...ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి పేదవాడికి గూడు కల్పించాలనేది ఇందిరమ్మ ప్రభుత్వం సంకల్పమని ఆయన తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ



16 లో..

# మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ట్రయిల్ రన్ 24న నిర్వహించాలి

మంత్రి తుమ్మల

నేషనల్ హైవే ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు మార్పు చేయాలి

వెలుగుమట్ల అర్బన్ పార్కు లో సాగునీటి పైప్ లైన్ వేయాలి

ఖమ్మం నగరంలో రహదారుల విస్తరణ చేపట్టాలి

**ఖమ్మం బ్యూరో జూలై 21, ప్రభాతవార్త:**

రఘునాధపాలెం మండలంలోని చెరువులన్నింటిని ఈనెల 24వ తేదీ న ట్రయల్ రన్ వేసి చెరువులు నీటితో నింపే లా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో

## 25 నుంచి ఆగస్టు 10 వరకు రేషన్ కార్డుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి..)

నీటిపారుదల శాఖ ద్వారా రైతులకు సాగునీరు విడుదల పై కలెక్టర్ లు దృష్టి సారించాలని అన్నారు. జూలై 21 వరకు మన రాష్ట్రంలో దాదాపు 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని, గత 3 రోజులు గా వర్షాలు ఎక్కువ కురుస్తున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయాలని, నగరంలో వర్షాలు ఉన్నప్పుడు ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పిడుగు పాటుకు మరణాలు సంభవిస్తున్నాయని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వర్షాలు వచ్చినప్పుడు చెట్ల కింద స్తంభాల దగ్గర ఉండకుండా చూడాలని అన్నారు. పిడుగు పాటుతో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించాలని, దీనికోసం పోలీసు అధికారులు వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని అన్నారు. వర్షాకాలంలో వచ్చే అంటూ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యంగా ఐటీడీఏ గిరిజన ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని అన్నారు. నీటి నిల్వ లు లేకుండా చూడాలని, ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉంటే అక్కడ ఆయిల్ బాల్స్ వంటివి స్థానిక సంస్థల ద్వారా వేయాలని అన్నారు. డ్రైయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా పరిధిలో ఉన్న ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహించాలని, ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసి పనితీరు పర్యవేక్షించాలని అన్నారు. అత్యవసర సమయంలో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు నిధులు కూడా అందుబాటులో పెట్టడం జరుగుతుందని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మన ప్రాజెక్టులలో నీరు నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత సంవత్సరం మన రాష్ట్రంలో దేశంలోనే అత్యధికంగా రెండు కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేశామని అన్నారు. గోదావరి బేసిన్ లో ప్రాజెక్టులలో నీరు తక్కువగా ఉందని, ఇక్కడ నీరు వృధాగా పోకుండా ప్రాజెక్టులలో ఎప్పటికప్పుడు నింపాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ,నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు, అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల స్టాక్ ఎంత అందుబాటులో ఉందో కలెక్టర్ రెగ్యులర్ గా ప్రకటనలు విడుదల చేయాలని, ప్రతి ఎరువుల షాప్ వద్ద స్టాక్ వివరాలు నోటీసు బోర్డులు పెట్టాలని, రెవెన్యూ, పోలీస్ అధికారులను నియంత్రణకు పెట్టాలని అన్నారు. ఎరువుల లభ్యత పై అసత్య ప్రచారాలను గట్టిగా తిప్పి కొట్టాలని సీఎం పేర్కొన్నారు. రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని అన్నారు. 20 నుంచి 25 శాతం ఎరువులు వ్యవసాయ అవసరాల కోసం కాకుండా ఇతర అంశాలకు, డీజిల్ వాహనాలలో పొగ తగ్గించేందుకు సబ్సిడీ ఎరువులు వినియోగిస్తున్నట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారని సీఎం అన్నారు. రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటూ సబ్సిడీ ఎరువులు దారి మళ్ళించకుండా చూడాలని అన్నారు. వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అంశాలకు యూరియా వినియోగిస్తే కఠినంగా వ్యవహరించాలని క్రిమినల్ కేసుల నమోదు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఎరువుల అంశంలో ఫిర్యాదులను నమోదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ జిల్లాలలో ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా దాదాపు 7 లక్షల రేషన్ కార్డులను ,31 లక్షల లబ్దిదారులతో మంజూరు చేసామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 96 లక్షల 96 వేల రేషన్ కార్డులు ఉన్నాయని, 3 కోట్ల 10 లక్షల మంది లబ్దిదారులు రేషన్ కార్డు ఉపయోగిస్తున్నారని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఉన్నప్పుడు ప్రజలు ఎక్కువ పట్టించుకోలేదని బ్లాక్ మార్కెట్లో పోయేదని, ప్రస్తుతం సన్న బియ్యం సరఫరా చేయడంతో చాలా డిమాండ్ వచ్చిందని, ప్రజలు తప్పనిసరిగా రేషన్ తీసుకుంటున్నారని సీఎం సంతోషం వ్యక్తం చేశారు. జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు మండల కేంద్రాలలో అధికారికంగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, వీటిలో తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్ లు పాల్గొనేలా చూడాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఒక చోట ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ఒక చోట పాల్గొనేలా కలెక్టర్ కోఆర్డినేట్ చేసుకోవాలని సీఎం తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్డీఓ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ కిందిస్థాయి సిబ్బంది అధికారులు ప్రజలను కలెక్టర్ అప్రమత్తం చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ..ప్రకృతి కరుణించిందని, ఈ సీజన్ లోను మంచి ఫలితాలు సాధిస్తామని అన్నారు. రైతులకు బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని, రైతు భరోసా అందించామని తెలిపారు. ఈ సీజన్లోనూ ప్రకృతి మన రాష్ట్రంపై కరుణ చూపించిందని, గత సీజన్ మాదిరిగానే పెద్ద ఎత్తున ఆహార ఉత్పత్తులు సాధించి దేశంలోనే తెలంగాణ ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తుందని అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కాగానే రైతు భరోసా నిధులు జమ చేశాం, సీజన్ ప్రారంభంలో వర్షాలు కాస్త నెమ్మదించిన ప్రస్తుతం విస్తృతంగా వర్షపాతం నమోదవుతుందని, రైతులు పంటలపరంగా ఇబ్బంది లేదని డిప్యూటీ సీఎం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల గారు యూరియా కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం మూలంగా క్రమంగా ఆ సమస్య కూడా పరిష్కారం అవుతుందని డిప్యూటీ సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. కలెక్టర్లు జిల్లాల్లో జాగ్రత్తగా సమన్వయం చేసుకుంటే యూరియా సమస్యను అధిగమించవచ్చని డిప్యూటీ సీఎం తెలిపారు. బ్యాంకులు కూడా సకాలంలో రైతులకు వ్యవసాయ రుణాలు అందిస్తున్నాయి, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరాకు మండలాల వారిగా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు సీఎం తెలిపారు. 10 సంవత్సరాలుగా పంపిణీకి నోచుకోని రేషన్ కార్డులు ప్రస్తుతం పెద్ద సంఖ్యలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుండడంతో సర్వత్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందుతున్నాయని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున కలెక్టర్లు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సందర్శించి, హెచ్ఓడి లకు టార్గెట్లు ఫిక్స్ చేస్తే సీజనల్ వ్యాధులను అధిగమిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. నాగార్జునసాగర్ కు వరద నీరు చేరుతుంది, నాగార్జునసాగర్ కు పైన ఉన్న ప్రాజెక్టులన్నీ నిండుగా ఉన్నాయని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఎప్పుడు కూడా జూలై చివర్లోనే నీటి ప్రవాహాలు కనిపిస్తాయి అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ ఆకాంక్షల మేరకు అధికారులు దృష్టి పెట్టి పనిచేస్తే మంచి ఫలితాలు సాధిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..కేంద్రం నుండి సరైన సహకారం లేదని, కావాల్సిన యూరియా సరఫరా కాలేదని అన్నారు. ఇప్పటికే 50 శాతం నాట్లు పడ్డాయని, వచ్చే నెలలో యూరియా కేంద్రం నుండి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్క్ఫెడ్ నుండి డీలర్లకు, డీలర్ల నుండి రైతులకు యూరియా సక్రమంగా పంపిణీ అయ్యేలా చూడాలన్నారు. యూరియా వ్యవసాయానికి మాత్రమే వాడకుండా ఇతర అవసరాలకు వాడకుండా పోలీస్, రెవెన్యూ, టాస్క్ఫోర్స్ అప్రమత్తం అవ్వాలని మంత్రి అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ..భారీ వర్షాల వల్ల ఎటువంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కురిసే వర్షాలను ప్రాజెక్టులలో నీటి నిల్వలు పెంచుకునేందుకు వ్యూహం ప్రకారం వ్యవహరించాలని అన్నారు.

### కార్టూన్ పోటీల్లో సత్యనారాయణకు

## జాతీయస్థాయి ప్రథమ బహుమతి

**-అధికార భాషా సంఘం అధ్యక్షుడు బుద్ధ ప్రసాద్**

**-చేతుల మీదుగా సత్కారం, బహుమతి స్వీకరణ**



*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:* ప్రముఖ సాహితీవేత్త మామిడిపూడి రామకృష్ణయ్య స్మారకార్థం విశాలాక్షి మాస పత్రిక 16వ వార్షికోత్సవం సందర్భంగా 'గ్రంథాలయాలు నేటి స్థితి' అనే అంశంపై జాతీయస్థాయి కార్టూన్ పోటీలు నిర్వహించగా మహబూబాబాద్ జిల్లా ఖజానాధికారి, ప్రముఖ చిత్రకారుడు వెంటపల్లి సత్యనారాయణ ప్రథమ బహుమతి గెల్చుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు టౌన్ లో జరిగిన బహుమతుల ప్రధానోత్సవంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపసభాపతి, తెలుగు భాషా సంఘం అధ్యక్షులు బుద్ధ ప్రసాద్, ఆ రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకన్నారు. వెంటపల్లి గారు ఇప్పటికే చిత్రకళ, కార్టూన్ రంగాల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో 30కి పైగా అవార్డులు అందుకున్నారు. ఒక్క కార్టూన్ రంగంలోనే 20అవార్డులు అందుకోగా, ఒక్క తెలుగు భాషపై నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్టూన్ పోటీలలో రెండు సార్లు ప్రథమ బహుమతులు, రెండు సార్లు ద్వితీయ బహుమతుల గెల్చుకున్నారు. 2020లో ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా అన్న పేరుతో వేసిన కార్టూన్ ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక ఓట్లు సాధించి ఏకంగా అమెరికన్ పొలిటికల్ ప్రెస్ కార్టూనిస్ట్ కెవిన్ కాల్కల్లాఘర్ను సైతం ఓడించి ఆ సంవత్సరం ప్రపచం ఉత్తమ కార్టూనిస్ట్ అవార్డు అందుకోవడంతో పాటు 2వేల నార్వే క్రోన్స్ నగదు బహుమతిని కూడా సొంతం చేసుకున్నారు. అదేవిధంగా కరోనా కార్టూన్ల పేరుతో ఒక అందమైన కార్టూన్ల బుక్ని కూడా ప్రచురించారు. ఖమ్మం జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో నేటికి వెంటపల్లి వేసిన చిత్రాలు వీక్షకులను అలరిస్తున్నాయి. 64కళలు.కాం అనే అంతర్జాల పత్రిక ద్వారా ఈ ఆర్టికల్స్ 27దేశాల ప్రజలు వీక్షిస్తున్నారు. వీరి కళా సేవను గుర్తించి 2017లో లలితకళా అకాడమి న్యూఢీల్లి వారు జాతీయస్థాయిలో నిర్వహించిన జాతీయస్థాయి దృశ్య కళా రచయితల సదస్సుకి తెలుగు భాష తరుపున ఆహ్వానం పంపిన నలుగురిలో వీరు ఒకరు కావడం గొప్ప గౌరవకారణం. ఉద్యోగ పరంగా జిల్లా ఖజానాధికారిగా ఎన్నో ఒత్తిడిలతో కూడుకున్న వృత్తిని ఎంతో చక్కగా నిర్వహిస్తూనే మరో ప్రక్కన తన ప్రవృత్తి అయిన చిత్రకళ, కార్టూన్, చిత్రకళా సాహిత్యంలో విశేష కృషిచేస్తున్న వెంటపల్లి కళా కృషిని జిల్లా కలెక్టర్తో సహ పలువురు జిల్లా అధికారులు, తెలంగాణ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు అభినందిస్తున్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి..)



ఇల్లు మంజూరు చేస్తామని ఆయన అన్నారు అంతే కాకుండా ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతతో ఆగదని ఇది నిరంతర ప్రక్రియ అని ఎవ్వరు కూడా ఆందోళన చెందవలసినటువంటి అవసరం లేదని ఆయన భరోసా కల్పించారు అనంతరం గాంధీ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించినటువంటి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు అక్కడి నుంచి చింతకాని రైతు వేదికలో మండలంలో దళిత బంధు రెండో దఫా అమోంటు సుమారు 214 మంది లబ్ధిదారులకు నాలుగు కోట్ల 63 లక్షల 15 వందల 726 రూపాయలు విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు దళితులందరూ స్వశక్తితో వ్యాపారాలు చేసుకొని ఆర్థికంగా బలపడాలన్నారు అంతేకాకుండా గతంలో ఎవరైనా దళిత బంధు యూనిట్లను అమ్ముకున్న అధికారులకు సహకరిస్తే వారి దగ్గర నుంచి మరల మీకు సంబంధించినటువంటి యూనిట్లను వెనుకకు ఇచ్చి తద్వారా వ్యాపారం చేసుకుని ఎదగాలని ఆయన అన్నారు అనంతరం లబ్దిదారులకు చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ,తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి ఎంపీడీఓ మంచు శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ , నాయకులు బందెల నాగర్జున తోటకూరి ప్రగతి ఆయా శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకుడిపై బెదిరింపు...

**- 10 మంది బిఆర్ఎస్ కార్యకర్తలపై కేసు నమోదు చేసిన పోలీసులు...**



సత్తుపల్లి జూలై 21 ప్రభాతవార్త : సత్తుపల్లి మండలం రుద్రాక్ష పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ల వ్యక్తిగత సహాయకుడు బత్తుల భరత్ కుమార్ ఇంటి పైకెళ్ళి దుర్భాషలాడిన బిఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు చేశారు. సత్తుపల్లి సిఐ తుమ్మలపల్లి శ్రీహరి సోమవారం తెలిపిన వివరాలు ప్రకారం రుద్రాక్షపల్లి గ్రామానికి చెందిన దాసరి శ్రీధర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నాడు రాత్రి తన సహచరులు తో మద్యం సేవించి రాత్రి 7 గంటల సమయం లోబత్తుల భరత్ కుమార్ ఇంటి ముందు అల్లరి చిల్లర శేష్టాల తో అస్యభ్యకర పదజాలాల తో, వారి ఇంటి ముందు వాహనాలు నిలిపి, పచ్చి బూతులతో కూడిన ఒక పాట ను ప్రజలు అందరు చూస్తుండగా రౌడీ ఇజం చేస్తూ ఏంటి అని అడిగితే నిన్ను, ని కాంగ్రెస్ నాయకులను చంపుతాము అని, వ్యక్తి గత కుటుంబ దూషణలు చేసినారని బిఆర్ఎస్ కార్యకర్తలపై భరతకుమార్ ఫిర్యాదు చేయడంతో పదిమంది పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. బర్తడే పార్టీపేరుతో రోడ్డుపై డ్యాన్స్ చేస్తూ న్యూసెన్స్ చేస్తూ ఉండగా చుట్టుపక్కల వారు సైతం ఫిర్యాదు చేయటంతో దాసరి శ్రీధర్ రెడ్డి,దాసరి ప్రదీప్ రెడ్డి, షేక్ జానీ, షేక్ అలీ,షేక్ జాన్ పాషా, అంగోతు సక్రు, కందిమల్ల నరేంద్ర, కందిమల్ల మనోజ్, సారా విష్ణు, కేలా వత్తుశ్రీకాంత్, ల పై కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు సీఐ శ్రీహరి తెలిపారు.

# రాచబంటి కృష్ణయ్యకు నివాళులర్పించిన నాయకులు

తల్లాడ, జులై 21, ప్రభాతవార్త:




ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందిన రాచబంటి పాపారావు తండ్రి రాచబంటి కృష్ణయ్య దశదిన కార్యక్రమం సోమవారం మల్లవరం గ్రామంలో వారి స్వగృహం నందు నిర్వహించారు. కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ హాజరై కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, భూక్య అంజయ్య, దుగ్గిదేవర రవీంద్ర, కె.వి, గుండ్ల వెంకటేశ్వర్లు, జమాల్ తదితరులు ఉన్నారు.

# సండ్ర పరామర్శ

తల్లాడ, జులై 21, ప్రభాతవార్త:

తల్లాడ మండలం అంజనాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో మృతిచెందిన గోసు నాగరత్నం కుటుంబ సభ్యులను సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య సోమవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, కార్యదర్శి దుగ్గి దేవర వెంకట్ లాల్, పినపాక బిఆర్ఎస్ పార్టీ నాయకులు వజ్రాల రామిరెడ్డి, మాజీ ఆత్మ డైరెక్టర్ కేతినేని చలపతి రావు, డీసీఎంస్ డైరెక్టర్ నల్లగొర్ల కృషయ్య, అనుమోలు కృష్ణయ్య, వెంకన్న, బిఆర్ఎస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.



# మద్యానికి బానిసై వ్యక్తి మృతి

పినపాక, ప్రభాతవార్త, జూలై 21:

మద్యానికి బానిసై వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తోగూడెం గ్రామానికి చెందిన ఇర్ప నరేష్ (37) కొంతకాలంగా మద్యానికి బానిసై తిరుగుతూ ఉండగా గత నాలుగు రోజుల క్రితం కనపడకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతుకుతుండగా కనపడలేదని, సోమవారం ఒక పాత ఇంటి వద్ద నుంచి దుర్వాసన వస్తుండగా చుట్టుపక్కల వారు గమనించి వెళ్లి చూడగా నరేష్ మృతి చెందినట్లు తెలిపారు.మృతునికి భార్య,కుమార్తె, కుమారుడు ఉన్నారు.మృతుడు తండ్రి బిక్షం ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఇ బయ్యారం పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

# పిడుగుపాటుకు పదిహేను మేకలు మృతి

కొత్తగూడెం టౌన్, జూలై 21 – ప్రభాతవార్త:



పిడుగుపాటుకు 15 మేకలు మృతి చెందిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... సుజాతనగర్ మండల కేంద్రం సుజాతనగర్ పంచాయతీ కాసాని ఐలయ్య కాలనీకి చెందిన కేసుపాక శ్రీను తనకున్న మేకలను సమీపంలోని మల్లెల హన్మంతరావు జామాయిల్ తోటకు తీసుకెళ్లాడు. మద్యాహ్నం వర్షం కురియడంతో పాటు పిడుగు పడింది. దీంతో శ్రీనుకు చెందిన 15 మేకలు మరణించాయి. వీటి విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని స్థానికులు తెలిపారు. ప్రభుత్వం బాధితుడిని ఆదుకోవాలని, నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

# చికిత్స పొందుతూ చిన్నారి మృతి

ఆళ్లపల్లి జూలై 21 ప్రబాతవార్త:



మండల పరిధిలోని చిన్నారి బాలిక మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం సోమవారం రాఘవపురం గ్రామంలోని ఈసం ప్రసాద్ కుమార్తె పల్లవి ఏడు సంవత్సరాలు గత వారం రోజుల క్రితం జ్వరం రావడంతో మండల పరిధిలోని ఆర్ఎంపి వైద్యుని దగ్గర చికిత్స చేయించగా జ్వరం తగ్గకపోవడంతో మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెంలో ప్రైవేటు వైద్యశాలలో తీసుకువెళ్లగా బాలిక పరిస్థితి విషమించడంతో అక్కడ నుండి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లి చికిత్స చేయగా ఇంకా మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు ఆ చిన్నారి బాలిక మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరు పర్వతం అయ్యారు.

# మాచర్ల కృష్ణ కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్లూరు, జులై 21, ప్రభాతవార్త:

కప్పల బంధం రోడ్డు లో ఇటీవల మృతి చెందిన మాచర్ల కృష్ణ కుటుంబాన్ని సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రధాన అనుచరుడు యాసా శ్రీకాంత్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి యాసా 100 కేజీల బియ్యం, 5 కేజీల కందిపప్పు, 10 కేజీల ఉల్లిగడ్డలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉబ్బన రాంబాబు, గుమ్మడిదల ప్రవీణ్, షేక్ ఖాసిం, బత్తుల రామారావు, మాచర్ల రాంబాబు, షేక్ బాజీ, షేక్ యాకోబ్ పాషా, మాచర్ల సత్యనారాయణ, మాచర్ల బాల కోటేశ్వరరావు, చింతపల్లి రాము పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# పిడుగుపాటుకు మహిళ మృతి


పినపాక ప్రభాతవార్త, జూలై 21:



పిడుగుపాటుకు మహిళా మృత్యి చెందిన ఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బోటిగూడెం గ్రామానికి చెందిన కొమరం రమణ (50) గ్రామం పక్కనే ఉన్న పొలంలో నాటు వేయడానికి కూలి పనికి వెళ్ళింది. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం ఉరుములతో కురిసిన వర్షానికి పొలంలో పనిచేస్తున్న రమణ సమీపంలో పిడుగు పడటంతో స్పృహ కోల్పోయింది. స్థానికులు స్పందించి చికిత్స నిమిత్తం హాస్పిటల్ తీసుకెళ్లే క్రమంలో రమణ మృతి చెందినట్లు తెలిపారు.

# గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం..

పెనుబల్లి, జులై 21, ప్రభాతవార్త:



పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి శివారు కుక్కల గుట్ట సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన పెనుబల్లి మండలం లంకపల్లిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెనుబల్లి మండలం లంకపల్లి శివారులో కుక్కల గుట్ట సమీపంలో ఓ మహిళ అస్తి పంజరాన్ని గుర్తించిన పశువులు కాపర్లు సోమవారం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మహిళా అస్తిపంజరంగా గుర్తించి విచారణ చేపట్టారు. సుమారు ఐదు, నెలలు క్రితం మహిళ చనిపోయి ఉంటుందని భావిస్తున్నారు. మహిళది హత్య లేక ఆత్మహత్య అనే కోణంలో వివరాలు సేకరించి ఈ సంఘటనపై పెనుబల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి పరిస్థితి విషమం

**- వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న శీలం ఉపేందర్**



ముదిగొండ ప్రభాతవార్త: శీలం ఉపేందర్ ఆరోగ్య పరిస్థితి విషమించినట్లు వైద్యులు సోమవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాణాపురం గ్రామానికి చెందిన శీలం ఉపేందర్ (35), తండ్రి చింతయ్య. నేలకొండపల్లి మండలం మంగాపురం తండకి సుతారి పని కోసం తన యొక్క మోటార్ సైకిల్ పై వెళ్లి మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో భోజనం చేయడానికి తన మోటార్ సైకిల్ పై బాణాపురంలోని తన ఇంటికి వస్తుండగా బాణాపురంలోని ఎన్టీఆర్ సర్కిల్ దగ్గరకు వచ్చేసరికి ఎదురుగా ఖమ్మం వైపు నుండి వస్తున్న కారు డ్రైవర్ తన యొక్క కారుని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి శీలం ఉపేందర్రావును మోటార్ సైకిల్ ను గుద్దగా ఉపేందర్ మోటార్ సైకిల్ పై నుండి రోడ్డుమీద పడిపోయి తలకు మరియు ఇతర చోట్ల బలమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారని అక్కడనుండి మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి ఉపేందర్ రావు ఆరోగ్యం పరిస్థితి విషమంగా ఉంది వెంటిలేటర్ పై చికిత్స అందిస్తున్నారని అతని భార్య శీలం లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా ముదిగొండ సీఐ ఓ మురళి తెలిపారు.

# అక్రమంగా పట్టాలను మంజూరు చేసిన పట్టాలను రద్దు చేయాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని పెద్దనల్లబెల్లి గ్రామానికి చెందిన కణితి చిన్నమ్మికు చెందిన భూములను అక్రమంగా వారి బంధువులే పట్టాలు చేయించుకున్నారని, అట్టి పట్టా పాసుబుక్కులను అధికారులు విచారణ జరిపించి రద్దు చేయాలని ఏవీఎస్‌పీ జిల్లా జాయింట్ సెక్రటరి సోంది మల్లుదొర, ప్రజాపంద మాస్‌లైన్ మండల కార్యదర్శి సాయన్న డిమాండ్ చేశారు. వృద్ధాప్యంలో ఉన్న కణితి చిన్నమ్మికు చెందిన భూములను అక్రమ పట్టాపాస్‌బుక్కులు మంజూరు చేసిన విషయంలో అధికారులు త్వరిత గతిన విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన



చేపడతామని వారు హెచ్చరించారు.

# మా మేడంలు మాకు రావాలి

## -జరిగిన దాంట్లో వారి తప్పేమి లేదు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం గిరిజన గురకుల పాఠశాలలో సోమవారం విద్యార్థులు ఆందోళన చేపట్టారు. మా మేడంలు మాకు రావాలి... జరిగిన దాంట్లో వారి తప్పేమి లేదు ... వారు నిర్లక్ష్య ధోరణి ప్రవర్తించలేదు... వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు.. అంటూ నినాదాలు చేశారు. వివరాలలోకి వెళితే ...

భద్రాచలంలోని గిరిజన గురుకుల బాలిక కళాశాలలో శనివారం విద్యార్థులకు ఉదయం అందించిన పొంగలిలో తెల్ల పురుగులు వచ్చాయి. ఈ విషయం తెలియక కొందరు అప్పటికే అల్పాహారాన్ని ఆరగించారు. గత మూడు రోజులుగా ఇదే విధంగా తెల్లపురుగులు వస్తున్నాయని చెప్పినా ఎవరు పట్టించుకోవడం లేదని వచ్చిన ఆరోపణలకు స్పందించిన ప్రిన్సిపల్ పద్మావతి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి విద్యార్థినిలకు బిస్కెట్లును పంపిణీ చేయించారు. ఈ విషయం ఐటిడిఏ పీవోకు తెలియడంతో సమగ్ర విచారణ జరిపించారు. పురుగులతో వచ్చిన బియ్యాన్ని వెనక్కి పంపించారు.



గురుకుల పాఠశాల వార్డెన్, ప్రిన్సిపల్‌ను బాధ్యులను చేసి సస్పెండ్ చేశారు.

దీంతో సోమవారం పాఠశాల విద్యార్థినిలు ఈ ఘటనకు బాధ్యులు వార్డెన్ రాజేశ్వరి, ప్రిన్సిపల్ పద్మావతిలు కాదని, మా ప్రిన్సిపల్‌ను, వార్డెన్‌ను వెనక్కి తీసుకుని రావాలన విద్యార్థులు స్వచ్ఛందంగా నిరసన తెలిపారు. పాఠశాలకు వచ్చే మార్గంలో రహదారిపై కూర్చొని నిరసన తెలియజేశారు.

# గాదెపాడులో రహదారిపైనే వరద నీరు

## - పేరుకుపోతున్న చెత్తాచెదారం

## - పంచాయతీలో అడుగడుగునా సమస్యలు

## - పట్టించుకునే వారు కరువు

*కారేపల్లి జూలై 21 ప్రభాతవార్త :*



సింగరేణి మండలంలో పలు గ్రామపంచాయతీలో పారిశుధ్యం పడకేసింది. సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పంచాయతీ కార్యదర్శుల పాలన కొనసాగుతోంది. కార్యదర్శుల పర్యవేక్షణ అంతంత మాత్రమే ఉండడంతో గ్రామాల్లో ఇబ్బందికరంగా మారింది. గ్రామాల్లో ఏమైనా సమస్యలున్నా చెప్పుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళితే సింగరేణి మండలం గాదెపాడు గ్రామపంచాయతీ గ్రామంలో పారిశుద్ధం అధ్వానంగా మారింది.రోడ్లపైనే మురుగునీరు గ్రామంలోని అంతరహదారులపై మురుగు నీరు నిలిచి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. రోజు వారీగా చెత్తను తొలగించక పోవడంతో రోడ్లపైనే చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సర్పంచులు ఉంటే తాము వారికి సమస్యలు తెలిపిన వెంటనే



పరిష్కరించేవారని, ఇప్పుడు అధికారులు ఎప్పుడు ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పలుచోట్ల రోడ్లు దెబ్బతిని అధ్వానంగా మారాయి. ప్రధానంగా మాణిక్యారం వెళ్లే రహదారి మార్గంలో బోరింగ్ పక్కన వరద నీరు నిలిచి ఇబ్బందికరంగా మారింది . ఈ ప్రాంతంలో ఇంకుడు గుంట లేకపోవడంతో బోరు నీరు రహదారిపైనే ఉంటుంది. ఇకపోతే పంచాయతీ కార్యాలయానికి కూత వేటు దూరంలో రహదారి మార్గం అధ్వానంగా మారింది. గంగుల ముత్తమ్మ ఇంటి వద్ద మురికి నీరు నిలువ ఉండి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఈ విషయమై గ్రామ కార్యదర్శికి తెలిపిన పట్టించుకోలేదని బాధితురాలు వాపోయారు. వర్షాకాలం వచ్చిందంటే ప్రతి సంవత్సరం ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందన్నారు. ఈ మార్గంలో పూర్తిగా మట్టి మీద వేయడంతో వరద నీరు నిలుస్తుంది. రహదారి పక్కన ఏపుగా పిచ్చి మొక్కలు పెరిగిన గ్రామపంచాయతీ పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. దీనికి తోడు వ్యవసాయ పరికరాలు రహదారి మార్గం పై ఉండటం ప్రధాన సమస్యగా మారింది.. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్యదర్శి జోక్యం చేసుకొని రహదారులపై వరద మురికి నీరును తొలగించే క్రమంలో కాలువలు తీసి పరిసరాల పరిశుభ్రత పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# వెంకటసాయి నగర్‌లో ఘనంగా బోనాలు

*కారేపల్లి జూలై 21 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఆ ప్పాయి గూడెం గ్రామపంచాయతీ వెంకటసాయి నగర్ లో సోమవారం ఘనంగా ఆషాడ మాస బోనాలను నిర్వహించారు. ఇటీవల నూతనంగా ప్రతిష్టించిన ముత్యాలమ్మ తల్లి గుడి వద్దకు కాలనీ మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని వెళ్లి ,బోనాలు సమర్పించి ,మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, మనుషులతో పాటు పశు సంపద కూడా బాగుండాలని ముత్యాలమ్మ తల్లిని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు చందవతు లక్ష్మణ్, రాంబాబు, కర్ణ, శంకర్, నాగేశ్వరరావు, లక్ష్మణ్, నాగేష్,




సర్పన్, ఈశ్వర్, తారాచంద్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# దుమ్ముగూడెం మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

## -పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెం మండలంలో సోమవారం విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తొలుత దుమ్ముగూడెం మండలంలోని చిన్నబండిరేవు గ్రామం వద్ద నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు భూ పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం లక్ష్మీనగరం గ్రామంలోని కమ్మవీధిలో నూతనంగా నిర్మించే వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు భూ పూజ చేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన కొత్తదంతెనం గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. తరువాత నారాయణరావుపేట గ్రామంలో ఆత్మీయ సమావేశంలో పాల్గొని గ్రామస్తులతో మాట్లాడారు. అలాగే గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడతామని గ్రామపెద్దలకు హామీ ఇచ్చారు. మండలంలోని కోయనర్సాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి ప్రజలతో మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, ఎంపీవో రామకృష్ణ, దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్, ఎస్సై గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లంకా శ్రీనివాసరావు, అన్నెం సత్యనారాయణమూర్తి, కుంజా శ్రీనివాసరావు, మట్టా వెంకటేశ్వరరావు, పిలకా వెంకటరమణారెడ్డి, దర్శి సాంబశివరావు, పలువురు డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురిపై దాడి చేసిన వీధి కుక్కలు

*భద్రాచలం క్రైమ్‌ప్రభాతవార్త:*



సోమవారం భద్రాచలంలో ముగ్గురిపై వీధి కుక్కలు దాడి చేశాయి. బ్రిడ్జి సెంటర్ వద్ద ఒక పాపను, రెవెన్యూ కాలనీలో ఒక వ్యక్తిని, అశోక్ నగర్ కాలనీ వద్ద ఒక పాపను వీధి కుక్కలు కరిచాయి. రాత్రి, పగలు తేడా లేకుండా వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ మనుషులపై దాడులకు దిగుతున్నాయి. దీంతో ప్రజలు భయ బ్రాంతులకు గురవుతున్నారు. వెంటనే వీధి కుక్కల నిర్మూలకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# జీఎం కార్యాలయంలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం

రుద్రంపూర్, జూలై 21 – ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేరువేరుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేంరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం యొక్క స్ట్రక్చర్ కమిటీ సభ్యులు అందజేసిన డిమాండ్లను జీఎం కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల యొక్క అమలుకు సాధ్య సాధ్యాలను పరిశీలించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీఎం తో పాటు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ నందు కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి సముద్రాల సుధాకర్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ ఉమాయిన్ పాల్గొన్నారు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ నందు వైస్



ప్రెసిడెంట్ ఎండి రజాక్, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి. నాగరాజు, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ జి. సీత రామరాజు పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా ఎస్ఓటు జీఎం జివి.కోటిరెడ్డి, డిజిఎం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీ రమేష్, జెవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వీ.నరసింహారావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, డిజిఎం (ఈ ఎం) ఏరియా వర్క్ షాప్ టి శ్రీకాంత్, ఏరియా స్టోర్స్ ఇంచార్జ్ లక్షణమూర్తి, ఇంచార్జ్ ఆర్.సి. హెచ్.పి ఎస్.కే.కరీముల్లా, డివైఎస్ఈ(సివిల్) అచ్యుతరామయ్య, మెడికల్ సూపర్డెంట్ ఎం.పరశురాములు, ఏరియా స్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, డివైపిఎం (పర్సనల్) గోవర్ధన హరీష్, సీనియర్ పిఓలు కె. దేవదాస్, డి కావ్య, కే.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మండలంలో భారీ వర్షం

**- ప్రధాన రహదారిపై మోకాళ్లలోతు నిలిచిన వర్షపునీరు**

చుంచుపల్లి, జూలై 21 – ప్రభాతవార్త:

చుంచుపల్లి మండల వ్యాప్తంగా సోమవారం మధ్యాహ్నం రాత్రి వరకు భారీ వర్షం కురిసింది. మండలంలోని విద్యానగర్ కాలనీలోని జాతీయ రహదారిపై వర్షానికి రోడ్డుపై మోకాళ్లలోతు వర్షపునీరు నిలిచింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండల వ్యాప్తంగా రైతుల పొలాలు, వరినాడు మడులు నీళ్లతో నిండిపోయాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. విద్యానగర్ పంచాయతీ సిబ్బంది వెంటనే



స్పందించి వర్షంలో తడుస్తూ నీరు నిలబడకుండా కాలువలు తీశారు.

# పాల్వంచలో షావోమీ స్టోర్ ప్రారంభం

పాల్వంచ టౌన్, జూలై 21 – ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరి మన్ననలు అందుకుంటున్న షావోమీ స్టోర్ – ఫ్యూచర్ టెక్ స్టోర్ నూతన బ్రాంచ్‌ను పాల్వంచ పట్టణంలోని రాజీవ్‌గాంధీ రోడ్‌లో ఏర్పాటు చేశారు. పట్టణ ప్రరజలకు స్మార్ట్ టీవీలు, అన్ని రకాల ఎలక్ట్రికల్ వస్తువులన్నింటినీ



అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ స్టోర్‌ను సోమవారం షావోమీ ఇండియా సేల్స్ హెడ్ కునాల్ అగర్వాల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

# సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)గా బి.వెంకన్న బాధ్యతల స్వీకరణ

కొత్తగూడెం, జూలై 21 – ప్రభాతవార్త:

సింగరేణి కాలరీస్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్)గా బి.వెంకన్న సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2010 భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐఆర్టీఎస్)కు చెందిన ఆయనను మూడేళ్ల పాటు సింగరేణికి డిప్యూటేషన్పై పంపించే ప్రతిపాదనకు క్యాబినెట్ అపాయింట్మెంట్స్ కమిటీ ఇటీవలే ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో ఆయన సింగరేణి భవన్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా సంస్థ ఛైర్మన్



మరియు ఎండీ ఎన్.బలరామ్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో ప్రతీ ఏటా సుమారు 700 లక్షల బొగ్గు రవాణా జరుగుతూ ఉంటుందని దీనిలో అధిక భాగం రైలు మార్గం ద్వారా పలు రాష్ట్రాల విద్యుత్ కేంద్రాలకు సరఫరా అవుతుందని, ఈ నేపథ్యంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా కంపెనీ లక్ష్యాలను సాధిస్తూ సంస్థ ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. సింగరేణి సంస్థలో పనిచేయటం ఒక అదృష్టంగా భావిస్తున్నానని, నిర్దిష్ట లక్ష్యాల మేరకు బొగ్గు రవాణా జరపడంలో శక్తి మేర కృషి చేస్తానని బి.వెంకన్న తెలియజేశారు.

# ఎఫ్.ఐ.పిలో గోల్డ్ మెడల్ సాధించిన కొప్పుల గోపాల్ రావు

పెనుబల్లి, జులై 21, ప్రభాతవార్త:



పెనుబల్లి మండలం చిన్నమ్మ గూడెం గ్రామానికి చెందిన కొప్పుల గోపాల్ రావు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ (ఎఫ్.ఐ.పి) ప్రకటించిన అవార్డులలో కలర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా



గోపాల్ మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మత్స్యకారుల జీవన శైలి వారి జీవన ఆధారం మీద తాను తీసిన ఫోటోకి కలర్ విభాగంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ (ఎఫ్.ఐ.పి) సంస్థ నుండి గోల్డ్ మెడల్ సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కొప్పుల గోపాల్ రావు ను పెనుబల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు కొనకళ్ల మధు, కార్యదర్శి చాట్ల భద్రం, కోశాధికారి జిల్లెళ్ల కృష్ణ చైతన్య, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సతీష్ లతో పాటు మండల యూనియన్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపారు.

# మార్షల్ ఆర్ట్స్‌లో నేషనల్‌స్టార్ ఎక్స్‌లెన్సీ అవార్డు అందుకున్న కాశీహుస్సేన్

కొత్తగూడెం టౌన్, జూలై 21 – ప్రభాతవార్త:



కొత్తగూడెంకి చెందిన మాజీ అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు ప్రముఖ కుంగ్ ఫూ కరాటే మాస్టర్ పెదపాటి కాశీ హుస్సేన్ (మార్షల్ ఆర్ట్స్ లో) "నేషనల్ స్టార్ ఎక్స్ లెన్సీ అవార్డు" అందుకున్నారు. మార్షల్ ఆర్ట్స్‌లో గత 35 సంవత్సరాల నుండి కుంగ్ ఫు, కరాటే విద్యార్థిగా, క్రీడాకారుడిగా, అనేక రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని అనేక పతకాలు, బహుమతులు, వివిధ అవార్డులు గెలుపొంది, శిక్షకుడిగా, ఇప్పటివరకు సుమారుగా 5000 మందికి ఉచితంగా మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇచ్చి ఇంకా అనేక మందికి శిక్షణ ఇస్తూనే ఉన్నారు. ప్రత్యేకంగా బాలికలకు ఆత్మ రక్షణ కొరకు సెల్ఫ్ డిఫెన్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మార్షల్ ఆర్ట్స్‌లో అనేక పదవులను నిర్వహించి 35 సంవత్సరాలు నుండి మార్షల్ ఆర్ట్స్ లో కొనసాగుతూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రంలోని, దేశంలోని వివిధ దేశాలకు చెందిన అనేకమంది మాస్టర్ల అభినందనలు పొందుతూ మార్షల్ ఆర్ట్స్‌లో యువతీ యువకులకు మాస్టర్లకు ఆదర్శంగా నిలిచిన కాశీ హుస్సేన్, మార్షల్స్ ఆర్ట్స్‌లో సేవలను గుర్తించిన వై.ఎం.కె మార్షల్ ఆర్ట్స్ అకాడమీ దేశంలో ప్రతిభావంతులైన విశిష్ట సేవలు అందించిన 50 మంది మాస్టర్లను ఎంపిక చేయగా అందులో కాశీ హుస్సేన్ కు స్థానం దక్కడం విశేషం, నిన్న ఆదివారం విజయవాడలో జరిగిన అవార్డు ప్రధాన కార్యక్రమంలో సినీ నటుడు భానుచందర్ చేతుల మీదుగా "నేషనల్ స్టార్ ఎక్సలెన్సీ అవార్డు"ను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ పాట్రన్స్ నాగ సీతారాములు, ఎస్.కే షాబీర్ పాషా, అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, ఛైర్మన్ కే. మహీధర్, ప్రధాన కార్యదర్శి కె.రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు వై .వెంకటేశ్వర్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుంగ్ ఫూ మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఐ.ఆదినారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, పలు క్రీడా సంఘాల ప్రతినిధులు కోచ్ సీనియర్ క్రీడాకారులు పలువురు మాస్టర్లు కాశీ హుస్సేన్‌ను అభినందించారు.

# దశాబ్ద కాలం దాటిన సమస్యలు తీరని గోధుమ వాగు

కొత్తగూడెం టౌన్, జూలై 21 – ప్రభాతవార్త:



గోధుమ వాగుపై నిర్మించిన వంతెన నిర్మించిన కాలం నుండి నేటి వరకు సమస్యలతో కూడుకొని ఉంటుంది వర్షాకాలం వస్తే నీరు వంతెనపై నిలిచి నీటి కోతతో వంతెన పై ఉన్న రోడ్డు గుంతల మయమై పోతుంది. గుంతలు లో పడి వాహనదారులు అనేకమంది గాయాల పాలు అయినా సంఘటనలు ఎన్నో జాతీయ రహదారి కావడం వల్ల ఇతర ప్రాంత వాహనదారులకు విషయం తెలియక ప్రమాదాలకు గురి అవుతున్నారు నీరు నిలవడానికి ప్రధాన కారణం రోడ్డు సరిగా వేయకపోవడం ఒకటైతే వంతెన పై రెండు పక్కల మట్టి పేరుకు పోయి నీరు పోవలసిన రంధ్రాలు మూసుకుపోవడం మరో కారణం కార్పొరేషన్ అధికారులు వంతెనపై శ్రద్ధ పెట్టకపోవడం ఈ పరిణామానికి కారణమని కూడా చెప్పవచ్చు కొత్తగారెండో పక్క నిర్మించిన వంతెన పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉంది ప్రజా సంక్షేమం కోసం పనిచేయాల్సిన అధికారులు ప్రజా సమస్యల కొరకు నిరంతరం శ్రమిస్తున్నామని చెప్పుకునే ప్రజా ప్రతినిధులు తక్షణమే దీనిపై శ్రద్ధ పెట్టి ప్రజల కు ఏర్పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని ఈ ప్రాంత ప్రజల తరఫునుండిరామవరం పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది.

# జూలై 28న జరిగే చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి....

**- జాతీయ సంఘం కన్వీనర్ డాక్టర్ వివేక్ హాజరు**

**- ఫీజులు చెల్లించకపోతే ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తాం**

**- చలో కలెక్టరేట్ గోడపత్రిక ఆవిష్కరణ**



**పాల్వంచ టౌన్, జూలై 21 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాల్వంచ స్థానిక ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బి వీరభద్రం, కేళోత్ సాయికుమార్,గుగులోత్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ జూలై 28న భద్రాద్రి కొత్తగూడెంలో చలో కలెక్టరేట్ కు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. 28న జరిగే చలో కలెక్టరేట్ సంఘం జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ హాజరుకానున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 8600 కోట్ల రూపాయల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని, ప్రైవేట్ కళాశాలలో ట్యూషన్ ఫీజులు చెల్లించలేక విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని, బడ్జెట్ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోయారని, ఫైనాన్స్ కంపెనీల దగ్గర వడ్డీలు తీసుకొని తిరిగి కట్టలేని పరిస్థితుల్లో యాజమాన్యాలు ఉన్నాయని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 3 సంవత్సరాల కాలంగా రీయంబర్స్మెంట్ చెల్లించలేదని, విద్యారంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుగార్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తిరిగి అదే విధానాలు అవలంబిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు గత 5 నెలల కాలంగా డైట్ బిల్లులు చెల్లించట్లేదు అని, ప్రతి నెల డేట్ బిల్ చెల్లించాలని కోరారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన మన ఊరు మన బడి పథకానికి ఇంతవరకు కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించకపోవడంతో కాంగ్రెస్ హయాంలో రోడ్డెక్కాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కొరవడినాయని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించాలని, ప్రైవేట్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులకు కూడా తెలుగు అకాడమీ పుస్తకాలు ఉచితంగా అందించాలని కోరారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులు తక్షణమే విడుదల చేయాలని, విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ లు ఇవ్వాలని, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కేజీ బీవీలలో విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికై జూలై 28న చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కెఎస్ మ్ ఇంజనీరింగ్ కళాశాల మైదానం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు వేలాదిగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. అనంతరం జూలై 28 చలో కలెక్టరేట్ గోడపత్రిక ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మేధావి వర్గం, అభ్యుదయవాదులు కార్యక్రమానికి మద్దతు తెలపాలని కోరారు, కార్యక్రమంలో జిల్లా ఇన్ చార్జి సిహెచ్ రామ్ చరణ్,నరేష్, యాకూబ్, అజయ్, సునీల్ , వినయ్, వరుణ్, ఆకాష్, ప్రసన్న, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 23న జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి

**- వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు**



**పాల్వంచ టౌన్, జూలై 21 – ప్రభాతవార్త:**

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరుతు పట్టణ పరిధిలో విద్య సంస్థల సన్నాహక సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదు.పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి రావలసిన స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ 8000. వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది.కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారని, గత ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను మరుగుదొడ్లను వంటశాలలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు అందించవలసిన మూత్రశాలలు మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. అమ్మాయిలు,అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని భవనాలు,మరుగుదొడ్లు, మూత్రశాలలు,వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చట్టాల ప్రకారం ఏ ఒక్క ప్రైవేటు ,కార్పొరేట్ విద్యా సంస్థలు నడవడం లేదు ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజుల దోపిడి చేస్తున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు,కార్పొరేట్ విద్య సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలి. నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలని తదితర డిమాండ్స్ పైన జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందుకు విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు మేధావులు సహకరించి విజయవంతం చేయాలని ఈ సంధర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ సతీష్ వంశీ రమణ వెంకటేష్ సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల అమలు కోసం నిరంతరం శ్రమిస్తున్న గాంధీ నెహ్రూ కుటుంబాల విధేయుడు ఖర్గే

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



**పాల్వంచ టౌన్, జూలై 21 – ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల అమలు కోసం నిరంతరం శ్రమిస్తూ గాంధీ నెహ్రు కుటుంబానికి విధేయుడుగా ఉంటున్న మహోన్నతవ్యక్తి ఖర్గే అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, దీదిలీళీ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.అఖిల భారత కాంగ్రెస్ (ఏఐసీసీ) అధ్యక్షులు, మాజీ కేంద్ర మంత్రి మల్లిఖార్జున ఖర్గే జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బర్త్డే కేక్ ను కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తొమ్మిదిసార్లు కర్ణాటక శాసనసభ్యునిగా, కేంద్ర కార్మిక, రైల్వే మంత్రిగా, లోక్ సభలో పార్లమెంటరీ పార్టీ నాయకునిగా, అనేక పదవులను చేపట్టారన్నారు. ఖర్గే నాయకత్వంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, ఎస్వీఆర్కే ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, వై. వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, వాసుమల్ల సుందర్ రావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, కాపా శ్రీనివాసరావు, జూనియర్ గద్దర్ బాషా, మస్నా శ్రీనివాసరావు, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, సమ్మిడి జనార్ధనరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ చట్టం 2023ను సవరించాలి

**- షరతులను తొలగించి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి**

**- మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా లక్ష్మీకుమారి**




**పాల్వంచ టౌన్, జూలై 21 – ప్రభాతవార్త:**

చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ చట్టం 2023ను సవరించాలని మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న లక్ష్మీకుమారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో పాల్వంచ మండల, పట్టణ భారత జాతీయ మహిళా సమాఖ్య 5వ మహాసభ జరిగింది. తొలుత మహాసభ ప్రారంభ సూచికగా జిల్లా అధ్యక్షురాలు కమటం చంద్రకళ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మీకుమారి మాట్లాడుతూ... మహిళా రిజర్వేషన్ బిల్లును చట్టం చేయడంలో క్షమించరాన్ని జాప్యం చేసిన కేంద్ర పాలకులకు వ్యతిరేకంగా భారత జాతీయ మహిళా సమాఖ్య 2021 వ సంవత్సరం సుప్రీం కోర్టులో కేసు వేయడం జరిగిందినీ, కోర్టుకు సమాధానం చెప్పడానికి పాలకులకు రెండు సంవత్సరాలు పట్టిందినీ విమర్శించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ అమలు చేయాలంటే చట్టంలో రెండు షరతులు కేంద్ర ప్రభుత్వం విధించింది ఒకటి జనగణన రెండు నియోజకవర్గల పునర్వి భజన చేసిన తరవాత టెర్మిషన్ చట్టం అమలు చేస్తామని చెప్పిందినీ, కానీ ఈ అంశాలకు చట్టానికి సంబంధం ఏమిటినీ ప్రశ్నించారు. తక్షణమే షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలు చేయకపోతే మహిళా లోకం తిరుగుబాటు తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రపంచ దేశాల్లో ఆనాడు మహిళల పరిస్థితులు ఎంతో దయనీయంగా ఉన్న పరిస్థితుల్లో మహిళా హక్కులకై, ఎనిమిది గంటల పని దినాలకై, ఓటు హక్కుకై, పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలకోసం, కనీస వేతనాల కోసం ఆనాడు మహిళా నాయకురాలు క్లారా జెట్ కిన్, రోజా లగ్జం బర్గ్, అలెగ్జాండ్రా కొల్లంతాయ్, కృప స్కయా లాంటి 50 దేశాల కమ్యూనిస్టు నాయకురాళ్లు ఎన్నో త్యాగాలు చేసి మహిళా హక్కుల సాధించారన్నారు. శ్రామిక మహిళలుకి చాలీచాలని వేతనాలతో గౌరవ వేతనాల పేరుతో శ్రమదోపిడికి గురవుతున్నారని, శ్రామిక మహిళలకి కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లోని పేద మహిళలు ఉపాధి పనుల కోసం వందల మైళ్ళు వలస వెళ్లి పని చేసుకోవాల్సిన దౌర్భాగ్యం పరిస్థితి నేటికి కొనసాగుతుందని ఉపాధి పని చేస్తున్నటువంటి పేదలకు వేతనాలు సరిగా అమలు కాని పరిస్థితి కనీసం రోజుకు 100 రూపాయలు కూడా గిట్టని పరిస్థితిలు ఉన్నాయని, మహిళలకి ఆత్మగౌరవం, సమాన పనికి సమాన వేతనం, వివక్ష లేని సమాజం రావాలంటే మహిళలందరూ ఐక్యంగా పోరాడితే తప్ప సాధించలేమని అన్నారు. శ్రామిక మహిళలు, పేద, మధ్యతరగతి మహిళలు ఐక్యంగా మహిళా హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య. జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ వీసంశెట్టి పద్మజ జిల్లా సహాయ కార్యదర్శి మామిడాల ధనలక్ష్మి మండల పట్టణ మహిళా సంఘం నాయకురాలు గాలి పద్మ చర్పలక్ష్మి, వాడే లక్ష్మి, కోరం స్వర్ణలత ధరమ్ సోత్ అరుణ వగ్గే ల పద్మ దాసరి లక్ష్మి కుమారి శివ పార్వతి కమటం ఈశ్వరమ్మ గడల తిరుపతమ్మ మాలోత్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా యంగల



<u>బోనకల్, ప్రభాతవార్త:</u>
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులుగా కలకోట గ్రామానికి చెందిన యంగల ఆనందరావు ఎన్నికయ్యారు. 1992లో ఏ ఐ ఎస్ ఎఫ్ మధిర మండల కార్యదర్శిగా, 1995 మధిర డివిజన్ కార్యదర్శిగా ఎన్నికైయ్యారు. 1997 లో ఏ ఐ ఎస్ ఎఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి గా ఎన్నికయ్యారు. 1998 మధిర ఏ ఐ వై ఎఫ్ మధిర నియోజక వర్గ కార్యదర్శి గా ఎన్నికయ్యారు. 1999 లో వ్యవసాయ కార్మిక సంఘం(ఏ ఐ కె ఎస్) ఉమ్మడి ఖమ్మం జిల్లా నియోజక వర్గ ప్రధాన కార్యదర్శిగా, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గా ఎన్నికయ్యారు. 2001 డి హెచ్ పి ఎస్( దళిత హక్కుల పోరాట సమితి) ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నికయ్యారు. 1998, 2001, 2005, 2007, 2009, 2012, 2015, 2016, 2018 ల లో వరుసగా సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. 2019 మొదటి సారి సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి గా ఎన్నికయ్యారు. 2022, 2025 లలో సిపిఐ మండల కార్యదర్శి గా ఆనందరావు వరుసగా ఎన్నికయ్యారు. చివరిగా మధిర లో రెడ్డి గార్డెన్ లో ఈ నెల 18, 19న సిపిఐ జిల్లా మహాసభలలో ఆనందరావుకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గా చోటు దక్కింది. విద్యార్థి నాయకుడిగా అనేక పోరాటాలు నిర్వహించి విద్యార్థులు సమస్యలు పరిష్కరించాడు. సిపిఐ నాయకుడిగా స్థానిక సమస్యలపై అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజల మన్ననలను పొందాడు. విద్యార్థి నాయకుడిగా, కార్మిక నాయకుడిగా, దళిత నాయకుడిగా ఇటు ప్రజల మెప్పు తో పాటు జిల్లా పార్టీ పొందగలిగాడు. తెలంగాణ ఉద్యమంలో పలు మార్లు అరెస్టయి, వివిధ సందర్భాలలో జైలుకు సైతం వెళ్లడం జరిగింది. బోనకల్ సిపిఐ కార్యదర్శిగా మండలంలో పార్టీ బలోపేతం కోసం నిరంతరం కష్టపడి శ్రమించారు. అటు సోదర పార్టీ సిపిఎం తో పాటు కాంగ్రెస్, టీఆర్ఎస్ తోనూ ఆయన మైత్రి కొనసాగించి అందరి మన్ననలు పొందారు. ఖమ్మం సిపిఐ జిల్లా కౌన్సిల్ లో అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యవర్గసభ్యులుగా ఆయన ఎన్నికావడం పట్ల సిపిఐ జిల్లా నాయకులు తూము రోషన్ కుమార్, బత్తినేని నీరజ, జక్కుల రామారావు, సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరావు, మండల కార్యవర్గ సభ్యులు ఆ కె న పవన్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శులు, సీపీఎం నాయకులు, ఆయా పార్టీ నాయకులు తదితరులు ఆనందరావును కలిసి అభినందించారు. యంగల ఆనందరావు మాట్లాడుతూ.. అత్యంత ప్రాధాన్యత కలిగిన సిపిఐ జిల్లా కార్యవర్గంలో తనను ఎన్నుకున్న జిల్లా మహాసభల ప్రతినిధులకు, జిల్లా కౌన్సిల్ కి ఆయన ధన్యవాధాలు తెలియజేశారు. ముమ్ముందు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. యువతను ప్రోత్సహించడం తో పాటు కమ్యూనిస్టు పార్టీ లో రాణించేలా కృషి చేస్తానని తెలిపారు.

# గంధసిరిలో ప్రభుత్వ స్థలం అక్రమణ

**ప్రభుత్వ స్థలములో ఫినిషింగ్.**
**నిర్మాణానికి పోసిన ముగ్గులు.**
**అధికారుల మాట వినని అక్రమదారులు**

<u>.ప్రభాతవార్త ముదిగొండ</u>





. ముదిగొండ. మండలపరిధిలో గంధసిరి గ్రామంలో ప్రభుత్వ ఇంటి స్థలాలను ఆక్రమించుకొని, నిర్మాణం చేయటానికి చుట్టూ ఫినిషింగ్ చేసి, ముగ్గులు పోసి గుంటలు తీయటానికి ప్రయత్నం చేస్తున్న విషయంపై స్థానికులు మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా, గంధసిరి గ్రామాన్ని సందర్శించి అక్రమణనకు, గురైన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్రమణ చేసిన అక్రమార్కులకు అధికారులు ప్రభుత్వ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, చేపడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీచేసిన అక్రమదారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకోవటానికి ఆధారాలు ఏమైనా ఉంటే, పత్రాలు తీసుకొని ముదిగొండ తాహశీల్దార్ కార్యాలయముకు రమ్మని చెప్పిన అక్రమదారులు పోకపోవటం విశేషం రెవెన్యూ అధికారులు గంధసిరి గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించి స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని చెప్పిన వినకుండా అక్రమదారులు ముగ్గుల పోసి నిర్మాణానికి గుంటల తీయటం వెనక గ్రామంలోనే రాజకీయ నాయకుల హస్తముందని పలువురు చెప్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి గంధసిరి గ్రామంలో అక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకొని అక్రమదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# హామీలు అమలు చేయలేకనే స్థానిక సంస్థల ఎన్నికలలో జాప్యం

**బి ఆర్ ఎస్ నియోజకవర్గ**
**సమన్వయకర్త నరసింహారెడ్డి**

<u>నేరేడుచర్ల జులై 21 ప్రభాతవార్త</u>



రాష్ట్రంలో ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీలను అమలు చేయలేకనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం చేస్తుందని బిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆరోపించారు, ఆయన సోమవారం నేరేడుచర్లలో బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు చేయలేకనే ఏదో ఒక సాకుతో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసుకుంటూ వస్తుందని అన్నారు, సర్పంచుల పదవీకాలం పూర్తయి దాదాపు 18 నెలలు పూర్తయిందని ఎన్నికలు నిర్వహించకపోవడంతో 127690 గ్రామపంచాయతీలలో గత మార్చి వరకు 15వ ఆర్థిక సంఘం 1170 కోట్ల రూపాయల నిధులు విడుదల కాక మురిగిపోయినట్లు వెల్లడించారు, అంతేకాకుండా 16 వ ఆర్థిక సంఘం నియామకం జరిగి కూడా మూడు నెలలు పూర్తయిందని ఆనిధులు కూడా నిలిచిపోయినట్లు పేర్కొన్నారు, గ్రామీణ వ్యవస్థ చిన్నాభిన్నమైందని ఆరోపించారు, స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో అధికార పార్టీ నాయకులను హామీల అమలుపై నిలదీయాలని పిలుపునిచ్చారు, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల లో నీ 13 పథకాలు 100 రోజుల్లో అమలు చేస్తామని విస్మరించారని తెలిపారు, మహాలక్షి ్మ, రైతు కూలీ, వరికి 500 రూపాయల బోనస్, నిరుద్యోగ భృతి, వికలాంగుల పెన్షన్ పెంపు, వృద్దాప్య పెన్షన్ పెంపు, తదితరాల పథకాల పంపిణీ జాప్యంతో రాష్ట్రంలోని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు బకాయి పడ్డదని ఎద్దేవా చేశారు, ఈ పథకాల అమలు కాక ప్రజలు ఏ విధంగా నష్టపోయింది వాడవాడలా బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు, కెసిఆర్ రైతుబంధు పథకం నాట్లకు నాట్లకు మధ్యన పంపిణీ చేయగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లకు ఓట్లకు మధ్య పంపిణీ చేస్తుందని విమర్శించారు, కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42!! సీట్లు కేటాయిస్తామని ప్రకటించిందని బి ఆర్ఎస్ పార్టీ కూడా 42!! సీట్లు కేటాయిస్తుందని తెలిపారు, ప్రభుత్వం బీసీ సంక్షేమానికి ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రకటించి అమలు చేయలేదని, ఎంబీసీ కి ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి మంత్రిని నియమించి అభివృద్ధి చేస్తామని ప్రకటించినప్పటికీ అమలుకు నోచుకోలేదు అన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతికహక్కు లేదన్నారు, ఈ సమావేశంలో అరి బండి సురేష్ బాబు, అప్పిరెడ్డి, నాగండ్ల శ్రీధర్, ్ చందమల్ల జయ బాబు, యల్లబోయిన లింగయ్య, చిత్తలూరు పెద్ద సైదులు, ఆనంతు శ్రీనివాస్ గౌడ్, బి రాపోలు నవీన్, చిట్యాల శీను, హుస్సేన్, సుదర్శన్, లకమల్ల రవీందర్, నారపరాజు రాము, భీమ్ శెట్టి శీను పాల్గొన్నారు.,




## భట్టి విక్రమార్క ఎప్పుడొచ్చినా వర్షమే అన్నదాతల్లో ఆనందం



<u>బోనకల్, ప్రభాతవార్త:</u>
భట్టి విక్రమార్క నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చినా వర్షమే.. ఆయన వస్తూనే వర్షాన్ని వెంటబెట్టుకోస్తారు అన్న మాట సోమవారం నియోజకవర్గమంతా మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. వర్షం అంటే పల్లె జనం అంతా హర్షిస్తారు.. దానికి తోడు వరాలు కురిపించే, అభివృద్ధి పూలు పూయించే మనసున్న నేతకు వర్షం జత కావడంతో సోమవారం నియోజకవర్గం అంతటా ఆనందోత్సాహాలు వ్యక్తం అయ్యాయి. భారీ వర్షం అయినప్పటికీ తమ మనసున్న నాయకుడు వెంట పిల్లలు మొదలు, వృద్ధుల వరకు కండువాలు కప్పుకొని రైతులు, కొంగులు కప్పుకొని మహిళలు, కేరింతలతో చిన్నారులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట పరుగులు తీశారు. గత వారాకాలం సీజన్లోనూ ఈ తరహా పరిస్థితి కనిపించిందని సర్వత్ర చర్చ మొదలైంది. తాజా వర్షాలతో ఇక పాడి పంటలక్ను కొదవలేదని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. భారీ వర్షం అయినప్పటికీ నిర్దేశించుకున్న కార్యక్రమాలన్నీ భారీ జనసందోహం మధ్య విజయవంతంగా కొనసాగాయి.

## అంతర్గత రహదారులకు పెద్దపీఠ వేస్తున్నాం.



<u>బోనకల్, ప్రభాతవార్త :(</u>
గామాలలో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మార్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక నిధులు కేటాయిస్తూ పెద్దపీఠ వేస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మండలంలోని చిరునోముల గ్రామంలో +1.72కోట్లు, రావినూతల గ్రామంలో 1.62కోట్ల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గ్రామస్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిసెట్టి, గిడ్డంగుల చైర్మన్ నాయుడుసత్యం, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు. కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి కిషోర్, బందం నాగేశ్వరావు, గాలి దుర్గారావు, పిల్లలమర్రి నాగేశ్వరావు, షాజహాన్, జానీమియా, బోయినపల్లి వెంకటేశ్వర్లు, మురళి, ముస్తాఫా, శాస్త్రీ, చేబ్రోలు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, భద్రూనాయక్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# మామూళ్ల మత్తులో ఉన్నతాధికారులు...

- పంచాయతీ కార్యదర్శితో నామమాత్రపు నోటీసులు
- అసలు సూత్రధారులు అధికారులే..
- అక్రమ నిర్మాణాల నుంచి భారీగానే వసూళ్లు.?
- ఏకంగా మూడంతస్తుల్లో ఫంక్షన్ హాల్...
- బఫర్ జోన్‌లో భారీగానే ముడుపులు

లక్ష్మీదేవిపల్లి, జూలై 21 - ప్రభాతవార్త:





"మన పెద్దలు ఏ మాటైనా... ఏ సామెత అయినా కానీ ఊరకనే చెప్పలేదు.. ప్రతీ దానికి ఒక్కో అర్థం ఉండే ఉంటుంది... అయితే వాటిలో ఒకటి "కలిసొచ్చే కాలానికి నడిసొచ్చే కొడుకు పుడతాడు..." అనే సామెత మనందరికీ తెలుసు... ఈ సామెతను ఖచ్చితంగా నిజం చేస్తున్నారు మన అధికారులు. ఎందుకంటే కాలం కలిసొస్తే... ఖచ్చితంగా జేబులు నిండా డబ్బులు వచ్చే స్థాయని వీళ్లంతా నిరూపిస్తున్నారు. మామూళ్ల మత్తులో తూగుతూ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తూ... కింది స్థాయి సిబ్బంది పావులుగా వాడుకుంటున్నారు. కిందిస్థాయి సిబ్బందితో నోటీసులు ఇప్పిస్తూ ఉన్నతాధికారులు మాత్రం సదరు నిర్మాణం చేస్తున్న వారి వద్ద నుంచి లక్షల్లో ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కిందిస్థాయి అధికారులకు అసలు ఈ విషయాల్లో ఎలాంటి సంబంధం లేకపోయినా కానీ వారినే తెరపై చూపిస్తూ తెరవెనుక మాత్రం తమ జేబులు నింపుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బఫర్ జోన్ అని తెలిసినా కానీ ఎవరూ నిర్మాణాలను నిలిపివేయడం లేదంటూ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు... అయితే ఆ నిర్మాణం ఇంటి కోసం కాదని... ఫంక్షన్ హాల్ నిర్మాణం అని తాజాగా పలువురు చెప్పుకుంటున్నారు. కమర్షియల్‌గా అయినా సరే నిబంధనలు వర్తించవా అంటూ అధికారులను నిలదీస్తున్నారు.

## - బరితెగించేశారు!...

అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణ దారులు బరితెగించేశారని చెప్పక తప్పడం లేదు.నిర్మాణాలు కోకొళ్లలుగా జరుగుతున్నాయి... అయినా వాటిపై ఎలాంటి చర్యలు తీసుకునే పరిస్థితి లేదు. వాటికిలంచాలే లక్ష్యంగా... అక్రమార్కులకు అండగాసదరు అధికారులు మామూళ్లకు అలవాటు పడి అక్రమ కట్టడాల మాటున కలెక్షన్ల దందాకొనసాగిస్తున్నారు. నైతిక విలువలు తాకట్టు పెట్టేసిన అవినీతినిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలు నిర్మాణాలకు మండల అధికారులు సహకరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ పంచాయతీలో బహుళంతస్తులు,పాత ఇళ్లపైనే అంతస్థుపై అంతస్తులు, దొడ్డిదారి కట్టడాలు అనుమతులు లేకుండానే షెడ్ల నిర్మాణాలుప్రమాదాలు జరిగితే ఎవరిని బాధ్యత...?అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా భద్రాద్రి జిల్లా మారుతోందని పలువురు చెప్పుకుంటున్నారు. అధికారుల తీరుపై అనేక ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ కొందరు అవినీతిపరులు కేవలం లంచాలు ఉంటే పనుల్లో మాత్రమే నిమగ్నమై పనిచేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఈ అక్రమకట్టడాల వెనక పంచాయతీ కార్యదర్శిని పావులా వాడుకొని ఉన్నతాధికారులు అవినీతి అక్రమార్కులకు సహకారం పూర్తిస్థాయిలో ఉండటంతో ఇక్కడ నిర్మాణదారుల ఇష్టారాజ్యంగానే నిబంధనలకు పాతరేసి మరీ కట్టడాలు సాగిపోతున్నాయి. ఎక్కడ విబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతుంటాయే అక్కడ ఈ అవినీతి గద్దలువాలిపోయి వసూళ్ళ దందాకు శ్రీకారం చుట్టేస్తున్నారు.

## - అక్రమ నిర్మాణాలకు అధికారుల సపోర్టు...

కొత్త ఇళ్లను నిర్మించేక్రమంలో కూడా నిబంధనలు పాటించడంలేదనేని ప్రధానమైన ఆరోపణ, సదరు అధికారులు పూర్తిస్థాయి అనుమతులు లేకుండా అంతస్తులపై అంతస్థులు కడుతూ పోతున్నా అడిగేవారు లేరా అనే ప్రశ్నలకు ఇక్కడ సమాధానాలు ఉండవు. ముర్రేడువాగుకు అత్యంత సమీపంలో సైతం ఇళ్ళ నిర్మాణాలు సాగుతున్నాయి. ఇక్కడ ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. ఇలాంటి చర్యల కారణంగా భవిష్యత్ ఏమైనా ప్రమాదాలు సంభవిస్తే భాధ్యత ఎవరిదనే వానికి సైతం క్లారిటీపుట్టగొడుగుల్లా బహుళంతస్తులు నిబంధనలతో పనిలేకుండా సదరు అధికారులను లోబర్చుకొని నిర్మాణకారుల అడ్డగోలుగా చేపడుతున్న బహుళంతసుల నిర్మాణాలు లక్ష్మీదేవిపల్లి మండలంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. మండలంలోని శ్రీనగర్ పంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా ఏకంగా మూడంతస్తుల భవంతిని కట్టేశారు. దానికి ఏకంగా లిప్టు కూడా పెట్టారు. అయితే అది ఇంటి నిర్మాణం అనుకున్నారు... కానీ దాన్ని ఫంక్షన్ హాల్‌గా మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. సదరు అధికారుల ప్రమేయంతోనే అంతా సాగుతోందనే ఆరోపణలు కూడా లేకపోలేదు. ఇంత అడ్డగోలుగా అక్రమకట్టడాలు సాగుతున్నాయనే ఆరోపణలపై పంచాయతీ ఉన్నతస్థాయి అధికారులు దృష్టిపెట్టి నిజాయితీగా విచారణ చేయగలిగితే " వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉంటాయి.

## - ప్రమాదాలు జరిగితే బాధ్యులెవరు...

ఎలాంటి నిబంధనలు లేకుండా ముర్రేడువాగు పక్కన బహుళ అంతస్తు నిర్మాణం చేపట్టారు. ముర్రేడువాగు పక్కనే నిబంధనలకు విరుద్ధంగా ప్రమాణాలుడు దూరంగా పెద్దపెద్ద నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టించుకోకపోవడంపై విభనసలు వ్యక్తమవుతున్నాయి. ముర్రేడువాగు సమీపంలో జరిగే నిర్మాణాలపై పరిశీలన లేకపోత భవిష్యత్తో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదంటూ మండల ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు. ఈ ఇక్రమనిర్మాణాల వ్యవహారంలో ఉన్నతస్థాయి అధికారులు సైతం పట్టనట్లుగా ఉండటంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అడ్డగోలు నిర్మాణాలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదులు వచ్చినా నోటీసులు ఇచ్చాం.. ఇస్తాం... అనే మాటలతో మభ్యపెట్టడం, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపనచేస్తూ పరోక్షంగా అధికారులే నిర్మాణదారులకు సహకరిస్తూ పోతున్నారనే విమర్శలు కూడా లేకపోలేదు.

## - పంచాయతీ కార్యదర్శితో నామమాత్రపు నోటీసులు

ఉన్నతాధికారులకు సమాచారం అందించి వారి ఆదేశాలను తూచా తప్పక పాటిస్తూ... వారు చెప్పినట్లుగానే సదరు బిల్డింగ్ విషయంలో ఐదుసార్లు నోటీసులు ఇచ్చామని పంచాయతీ కార్యదర్శి చెప్పారు. అయితే ఉన్నతాధికారులు చెప్పకుండా తానే ఎలాంటి యాక్షన్ తీసుకోవడానికి వీల్లేదు. అయితే నోటీసులు ఇవ్వమని చెప్పిన అధికారులు సదరు కార్యదర్శి నోటీసులు ఇవ్వగానే ఉన్నతాధికారులు ఆ విషయాన్ని ఆసరాగా చేసుకొని సదరు యజమానుల నుంచి భారీగానే ముడుపులు తీసుకున్నట్లు తెలుస్తోంది. కిందిస్థాయి అధికారిని పావులా వాడుకొని తమ పబ్బం గడుపుకుంటున్నారని, అసలు ఉన్నతాధికారులకు తెలియకుండా కిందిస్థాయి సిబ్బంది, అధికారులు ఏమీ చేయలేరనే విషయం బహిర్గతమైంది. దీనిపై కలెక్టర్ స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## - సెటిల్మెంట్ కోసమే ఐదుసార్లు నోటీసులు

### -మాలోత్ గాంధీ నాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు

సదరు యజమాని వద్ద నుంచి ఎంతోకొంత డబ్బులు గుంజాలనే



ఉద్దేశం, సెటిల్‌మెంట్ చేసుకోవాలనే ఆలోచనతోనే అధికారులు ఐదుసార్లు నోటీసులు ఇచ్చారు. ఉన్నత అధికారులు పంచాయతీ కార్యదర్శితో నోటీసులు ఇప్పించేసి తమ పనైపోయిందన్నట్లు ఊరకున్నారు. అయితే తాము అడిగినంత డబ్బులు ఇచ్చుకుంటే ఎలాంటి సమస్యలు రావని చెప్పారో ఏమో తెలియదు కాని సదరు బిల్డింగ్ యజమాని నుంచి మాత్రం భారీగానే దండుకున్నారు. ఉన్నతాధికారులు ఏది చెప్తే కార్యదర్శి అదే చేస్తాడు. అధికారులు చెప్పారని కార్యదర్శి నోటీసులు ఇచ్చారు. అంతవరకే తనకు తెలుసు మిగతాదంతా ఉన్నతాధికారులు చూసుకున్నారు. బిల్డింగ్ విషయంలో ఎంత డీల్ సెట్ చేసుకున్నారో. ఉన్నతాధికారులు ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

# 23న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

విద్యార్థి సంఘ జేఏసీ

ఇల్లందు,అర్బన్, జూలై 21, ప్రభాతవార్త :



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరుతు పట్టణంలోని ఏలూరి లక్ష్మీ నారాయణ భవనంలో సోమవారం విద్యార్థి సంఘ జేఏసీ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ , ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యుడు బి.కిషన్. పి డి ఎస్ యు ఇల్లందు పట్టణ కోశాధికారి గంగాధర గణేష్, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు ఈ.రాజేష్. పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు శ్యామ్ పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదు.పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి రావలసిన స్కాలర్‌షిప్,ఫీజు రియంబర్స్మెంట్ 8600 కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది.కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారని, గత ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను మరుగుదొడ్లను వంటశాలలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు అందించవలసిన మూత్రశాలలు మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. అమ్మాయిలు,అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని భవనాలు,మరుగుదొడ్లు, మూత్రశాలలు,వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలని తదితర డిమాండ్స్ పైన జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందుకు విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు మేధావులు సహకరించి విజయవంతం చేయాలని ఈ సంధర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి డి ఎస్ యు రాజోలు మహేష్,నాగరాజు ఎస్ఎఫ్ఐ నాయకులు కిషోర్. పి డి ఎస్ యు బి.భార్గవ్ ఏ ఐ ఎస్ ఎఫ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

కారేపల్లి : జూలై 21 ప్రభాతవార్త



సింగరేణి మండలంలో బీఆర్ఎస్‌కు గట్టి దెబ్బతగిలింది. ఎర్రబోడు, మాణిక్యారం, దుబ్బతండా గ్రామపంచాయతీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌కు జై కొట్టారు.వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌కు చెందిన మాజీ రైతు బంధు గ్రామ అధ్యక్షులు అడపా పుల్లారావు, మాజీ సర్పంచ్‌లు భూక్యా రంగారావు, అంగోత్ మత్రు, నాయకులు అంగోత్ శంకర్ లు బోనకల్ మండల ముష్టికుంట విచ్చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిశారు. భట్టి సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఉపముఖ్యమంత్రి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ కార్యకర్తలుగా పేదల అభ్యున్నతికి పాటుపడాలని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పేదలకు అందేలా చూడాలని ఈసందర్భంగా ఉపముఖ్యమంత్రి నూతన కార్యకర్తలకు సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, నర్సింగ్ శ్రీనివాసరావు, బానోత్ దేవ్లానాయక్, పెద్దబోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోశయ్య, కడియాల సుధాకర్, కుర్సం సత్యనారాయణ, వాగంటి వెంకటేశ్వర్లు, ఎండీ.హనీఫ్, వాంకుడోత్ కృష్ణ, సట్టు వీరభద్రం పాల్గొన్నారు.

## ప్రియదర్శిని లో వైభవంగా బోనాల ఉత్సవాలు

ఖమ్మం విద్యా విభాగం జూలై 21, ప్రభాత వార్త:



ప్రియదర్శిని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అంగరంగ వైభవంగా బోనాలు ఉత్సవాలు సోమవారం స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో బోనాల పండుగ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రియదర్శిని కళాశాల చదువులోనే కాకుండా అన్ని రంగాల్లో విద్యార్థులకు తర్ఫీదునిస్తుందని అందులో భాగంగానే ఈ బోనాలు పండుగ ఉత్సవాలను నిర్వహించడం జరిగిందని ప్రకృతి విపత్తులు జరగకుండా విష జ్వరాలు ప్రబలకుండా బోనాల పండుగను జరుపుకుంటారని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నళిని, ప్రిన్సిపల్ వి రామారావు, అకడమిక్ డైరెక్టర్ ఎం శివకుమార్ మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## మొక్కలు నాటండి భవిష్యత్తును నిర్మించండి

### జమాతే ఇస్లామిక్ హింద్ విజ్ఞప్తి

### పది లక్షల మొక్కలు నాటేందుకు సి ఐ ఓ లక్ష్యం

### విలేకరుల సమావేశంలో చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్

ఖమ్మం జూలై21, ప్రభాత వార్త:



చేతులు మట్టిలో దేశభక్తి హృదయాంలో అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా మిషన్ ప్లాంటేషన్ లో భాగంగా జమాతే ఇస్లామిక్ హింద్, చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు నాటాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు జమాతే ఇస్లామిక్ హింద్( సి ఐ ఓ) అధ్యక్షురాలు ఆస్మా అంజుమ్, సెంట్రల్ అధ్యక్షురాలు ఆస్వియా అంజుమ్ లు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మొక్కలు నాటాలనే సంకల్పంతో ఒక మంచి సామాజిక కార్యక్రమాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే లక్షలాది మొక్కలు నాటడం జరిగిందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి భవిష్యత్తును నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ చిన్నారులు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, అది ప్రతి ఒక్కరి బాధ్యత అని తమ వంతు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక యజ్ఞల చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐఓ నాయకురాలు పాయిజ, నజియా, హుస్సేన్ బి, పర్జన, సుల్తానా, ఫాతిమా, సరిహ, అబ్దుల్, అక్ష, అజ్మన్, సమీరా, గౌస్య, ఇక్బాల్, అసిఫా, లిజ, ముస్ఫర, తదితరులు పాల్గొన్నారు.

## 19వ డివిజన్లో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

కార్పొరేషన్ జూలై 21 ప్రభాత వార్త

ఖమ్మం నగరం 19వ డివిజన్ లో గ్రేస్ మినిస్ట్రీస్ ఫౌండర్ జాకబ్ మారినేని ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించబడిన ఉచిత వైద్య శిబిరము విజయవంతమైంది స్థానిక సాంబాని నగర్, శాంతి హై స్కూల్ దగ్గర బెయేర్షెబా ప్రార్థన మందిరము ఆధారముగా డివిజన్ లోని ప్రజలకు ప్రముఖ వైద్యులచే ఉచితముగా వైద్యము, డాక్టర్ చే సూచించిన మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ హాజరయ్యారు .ఈ ఉచిత వైద్య శిబిరానికి జనాలు భారీ ఎత్తున వచ్చి ఉచిత వైద్య శిబిరమును విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్, చర్చి సభ్యులు, పాషా, భాస్కర్, నర్సిరెడ్డి, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, మరియు చర్చి పాస్టర్ కి, చర్చి సభ్యులకు ఆ దేవుని కృప ఎల్లప్పుడూ ఉండాలని డివిజన్ కార్పొరేటర్ తెలిపారు.

## ఇసుక లారీల వద్ద అక్రమ వసూళ్లు


### - గ్రామ అభివృద్ధి పేరిట ఒకరు...సంక్షేమం పేరుతో మరోకరు

### -గగ్గోలు పెడుతున్న లారీ ఓనర్లు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21 :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఇతర ప్రాంతాల నుంచి లోడింగ్ కోసం మణుగూరు వస్తున్న ఇసుక లారీల వద్ద నుంచి సంఘ సంక్షేమం అంటూ ఒకరు, గ్రామ అభివృద్ధి అంటూ మరోకరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సంఘటన పెద్ద చర్చనీయాంశమైంది. గడిచిన ఐదు రోజులుగా మణుగూరు మండల పరిధిలో ఇసుక రీచ్‌ల వద్దకు వస్తున్న లారీల నుంచి స్థానికంగా ఉన్న కొందరు వ్యక్తులు ప్రతి లారీ రూ.100 లు చెల్లించాలని దౌర్జన్యానికి పాల్పడుతున్న విషయం వెలుగులోకి వచ్చింది. తిర్లాపురం, అన్నారం-1, అన్నారం-2, పద్మగూడెం-1, పద్మగూడెం-2 ఇసుక రీచ్‌లకు లోడింగ్‌కు వస్తున్న లారీల వద్ద నుంచి మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రిజిష్టర్డ్ నంబర్-3637-96 పేరిట ప్రతి లారీ వద్దనుంచి రూ.100లు వసూళ్లు చేసుకుని రశీదులు ఇస్తున్నారు. వీరితో పాటుగా రీచ్‌కు వెళ్లే దారిలో రాజుపేట గ్రామం వద్ద ఇసుక లారీ రుసుము రాజుపేట అభివృద్ధి కోరకు అని ముద్రించబడిన రశీదులతో ప్రైవేట్ వ్యక్తులు ఈ అక్రమ వసూళ్లకు తెరలేపారు. ఎటువంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న ఈ వసూళ్ల మూలంగా ఒక్కో లారీ యజమాని రూ.200లు చెల్లించాల్సి వస్తుండగా ఈ డబ్బులను లారీ యజమానులు తమకు ఇవ్వడం లేదని డ్రైవర్ వృత్తిపై అధారపడి జీవిస్తున్న తమకు అదనపు భారంగా ఈ వసూళ్లు పరిణమించాయని లారీ డ్రైవర్లు గగ్గోలు పెడుతున్నారు. గతంలో ఇదే తరహాలో మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ సంఘం వసూళ్ల చేసిన డబ్బులకు లెక్కలు తేలక అనేక గోడవలు జరిగిన సంఘటనలు కోకోల్లలు ఉన్నాయి. ఈ వసూళ్లకు మద్దతు పేరిట కొందరు నాయకులు వచ్చిన డబ్బుల్లో నెలవారి, రోజు వారి మాముళ్ల సంక్షేమం కోసం వసూళ్ల చేసిన డబ్బులు తమ జేబుల్లోకి జమ చేసుకున్న సంఘటనలు లెక్కలేనన్ని ఉన్నాయి. పూర్తి చట్టవిరుద్ధంగా జరుగుతున్న ఈ అక్రమ వసూళ్లపై అధికారులు తెలిసి మౌనంగా ఉన్నారో, తెలియక మిన్నకున్నారో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ప్రధానంగా రాజుపేట గ్రామం వద్ద కేవలం ముగ్గురు నలుగురు వ్యక్తులు గ్రూప్‌గా ఏర్పడి గ్రామ అభివృద్ధి ముసుగులో కొనపాగిస్తున్న అక్రమ వసూళ్ల దందా స్థానిక గ్రామ ప్రజలకు తెలియక పోవడం విద్దూరంగా ఉంది. ఈ అక్రమ వసూళ్ల ప్రక్రియలో వాటాల కోసం వివాదం తలెత్తితే ఎటువంటి దారుణాలైన జరిగే అవకాశం లేకపోలేదు. అధికారులు ప్రత్యేక శ్రద్ధకనబరిచి ఈ అక్రమ దందాపై దృష్టిసారించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ వారిని సంప్రదించగా అధికారుల దృష్టిలో పెట్టిన తర్వాతే ఈ వసూళ్లు చేసినట్లు చెప్పారు. మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రస్తుతం ఎదుర్కోంటున్న అర్ధిక పరిస్థితి నేపధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా లారీ యజమానుల సంక్షేమం కోసం ఇసుక రీచ్‌లు కొనసాగుతున్న చోట ఇటువంటి రశీదు చెల్లింపులను లారీ యజమానులు అందరూ అంగీకరించిన మేరకే రూ. 100 వసూళ్లు చెస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే తమ అసోషియేషన్ తరుపున అందరి సభ్యుల అమోదంతో ఐదు రోజుల పాటు మణుగూరు వచ్చిన ఇతర ప్రాంతా లారీల నుంచి రూ.100 వసూళ్ల చెసినట్లు తెలిపారు. తాము చేపట్టిన కార్యక్రమం సంఘ సంక్షేమం కోసం కాగా తమను అనుసరించి కొందరు వ్యక్తులు రాజుపేట గ్రామం వద్ద ఇదే తరహాలో వసూళ్లకు పాల్పడడంతో లారీ యజమానులపై అదనపు భారం పడుతున్న దృష్ట్య తమ సంఘం తరుపున ఈ కార్యక్రమాన్ని నిలిపివేసినట్లు వారు తెలిపారు.



MANUGURU LORRY OWNERS WELFARE ASSOCIATION
మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
Regd. No 3637/96
మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - 507 117
A1
నెం. 746
తేది :
లారీ నెంబర్: TS 28T 55 88
నుండి
విరాళము : రూ॥ 100
సెక్రెటరీ





## అంగరంగ వైభవంగా ఆషాడ మాసం బోనాల పండుగ

ఖమ్మం కల్చరల్ జూలై 21 ప్రభాతవార్త:



ఖమ్మం రెడ్డి పల్లి గ్రామం మారెమ్మ గుడి ప్రాంతంలో ఆషాడ మాసం బోనాల పండుగను గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు . తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాలను



మహిళలు భక్తి శ్రద్దలతో తయారుచేసి డప్పు వాయిద్యాలతో , మేళతాళలతో , నృత్యలతో ఊరేగింపుగా వెళ్లి మారెమ్మ దేవాలయంలో ఉన్న అమ్మవారికి నైవేద్యం సమర్పించి బోనాలతో మొక్కులు చెల్లించి ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో , సిరి సంపదలతో , పాడిపంటలతో , సుఖ సంతోషాలుగా ఉండాలని వేడుకున్నారు. ఆలయం ప్రధాన అర్చకులు రామశర్మ , గుర్రం పద్మ , నాగమణి , వరలక్ష్మి , రంగమ్మ , తీగల నాగమణి , అనుమల పద్మ తదితరులు పాల్గొన్నారు .

## ఆషాడ మాసం సందర్భంగా ఘనంగా గోరింటాకు వేడుకలు

ఖమ్మం కల్చరల్ జూలై 21 ప్రభాతవార్త:



తెలంగాణ గాండ్ల మహిళా సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలు ఆషాడమాస శుభ సందర్భంగా సోమవారం ఖమ్మం టిఎన్జిఓ ఫంక్షన్ లో ఘనంగా జరుపుకున్నారు .ఈ ఆషాడ మాసం పుణ్య సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఖమ్మం జిల్లాలో ఈ వేడుకలు ఉత్సాహపూరితంగా ఆనందభరితంగా జరిగాయి. ఈపర్వదినాన్ని మహిళల సభ్యులు పాల్గొనడం ద్వారా మరింత విశిష్టంగా జరుపుకున్నారు. సంస్కృతి పరిమళాల మధ్య జరిగిన ఈ వేడుకలు విజయవంతంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక మహిళలకు హృదయపూర్వక కృతజ్ఞతలు. గాండ్ల మహిళా సంఘం అధ్యక్షురాలు వేల్పుల మాలతి కార్యదర్శి పొతు రాజశ్రీ కోశాధికారి గుజ్జేటి శైలజ కార్యవర్గ సభ్యులు జక్కం సుజాత, గుద్దేటి సునీత,భుదాటి రేణుక, బెక్కంటి ప్రవీణ, పోతు రాధ, గుజ్జెటి సునీత, వరికుంట సంపూర్ణ, బెక్కంటి లావణ్య, వేల్పుల రమ్య, పద్మ మరియు ఈ కార్యక్రమంలో సుమారు వందమందికి పైగా మహిళలు పాల్గొన్నారు పాల్గొన్న ప్రతి మహిళకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు.

# పట్వారి వెంకటేశ్వరును పరామర్శించిన మేకల మల్లిబాబు యాదవ్

**- సీతమ్మ చిత్రపటానికి నివాళులు**

**కామేపల్లి, జూలై 21 ప్రభాతవార్త :**





కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన పట్వారి తోటకూరి వెంకటేశ్వ ర్లు ను డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి లక్ష్మి సోమవారం పరామర్శిం చారు. ఇటీవల వెంకటేశ్వర్లు సతీమణి సీతమ్మ మృతి చెందడంతో పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా సీతమ్మ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, తోటకూరి శివయ్య, ఎడ్లపల్లి బాబు, నల్లమోతు వెంకట నరసయ్య, సిరిపురపు రవి, శీలం పుల్లయ్య, అంబడి పూడి సత్యం తదితరులు పాల్గొని సీతమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

# తోటకూరి సీతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

**కామేపల్లి, జూలై 21 ప్రభాతవార్త:**






కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో తోటకూరి సీతమ్మ దిశ దిన కార్యక్ర మంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనక య్య, తెలంగాణ రాష్ట్ర అగ్రి కల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి సోమవారం పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. సీతమ్మ మృతి తీరనిలోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయ ణ, సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూ డి రాంబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, తోటకూరి శివయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, మండల కాంగ్రెస్ నాయ కులు ఇట్టా శ్రీను, ఎడ్లపల్లి బా బు, నల్లమోతు వెంకట నరసయ్య, యలమద్ది నరసింహారా వు, కమటం వెంకటేశ్వర్లు పాల్గొని సీతమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

# పేదలకు అండగా ఎర్ర జెండా

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21 :**



పేదలకు అండగా ఎర్రజెండా ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య అన్నారు. ఆయన సోమవారం కట్టుమల్లారం, మణుగూరు గ్రామల్లో జరిగిన సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం సీపీఐ ఎంతో చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చన అన్ని హామీలను అమలు చేయాలని డియాండ్ చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం శ్రమించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, సర్వర్, గంగయ్య, శంకర్, వి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**-అండగా ఉంటాం**

ఆటో కార్మికులకు సీపీఐ అండగా ఉంటుందని, ఎవ్వరూ అధైర్యపడవద్దని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య అన్నారు. ఆయన స్థానిక సీపీఐ కార్యాలయం జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆటో కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు, అన్ని సమస్యలు పరిష్కారం అయేలా కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, బిక్షం, జీవీ, సీతారాములు, ప్రసాద్, వీరాచారి, సతీష్, భాస్కర్, రామకృష్ణ, అశోక్, లింగమల్లు, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

# వికసించని ....యువవికాసం

**- బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు రామకృష్ణ**

**కరకగూడెం ప్రభాతవార్త:**



యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం తుంగలో తొక్కిందని బిఆర్ఎస్ పార్టీ యువజన మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ అన్నారు. సోమవారం అశ్వాపురం తీళీళీ మండల కార్యాలయంలో వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు చేయూత అందించాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరంభ శూరత్వంగా యువ వికాసాన్ని హడావుడిగా మొదలుపెట్టి మొగ్గలోనే తుంచి వేసిందని, యువ వికాసం పథకం వికసించకుండానే ముగిసి పోయిందని, అమలు చేయకుండా తుంగలో తొక్కిందని బిఆర్ఎస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు గద్దల రామకృష్ణ ఆరోపించారు, తెలంగాణా ఆవిర్భావ దినోత్స్నవ జూన్ 2 న ఈ పథకం ప్రారంభిస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా అతీగతీ లేదన్నారు. ఈ పథకం ద్వారా మండలంలోని నిరుద్యోగ యువకులకు ఆర్థిక సహాయం అందిస్తారన్న ఉద్దేశంతో మండలం లో సుమారు 2 వేల మంది నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకొని ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం అనాలోచిత పథకాలను పెట్టి నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లే ప్రయత్నం చేస్తుందని ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా పెట్టిన ఈ పథకాన్ని నమ్ముకుని అర్హులైన వారు పథకాన్ని పొందేందుకు ఆన్లైన్లో వందలాది రూపాయలు వెచ్చించి దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఈ పథకం ఇవ్వకపోవడం ముమ్మాటికీ నిరుద్యోగులను మోసం చేయడమే అని సందర్భంగా అయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని వీలైనంత తొందర్లో లబ్ధిదారుల ఎంపిక చేపట్టి యూనిట్లను మంజూరు చేయకపోతే రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో యువత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. వెంటనే పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అశ్వాపురం మాజీ ఉపసర్పంచ్ భూక్య చందులాల్, మామిడాల శివయ్య కాలువ సంసోను. మేకల భాస్కర్ మురికిపూడి అశోక్ పాల్గొన్నారు




# పర్సనల్ డిపార్టుమెంట్ సమీక్షా సమావేశం



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు సోమవారం ఏరియా పర్సనల్ డిపార్ట్‌మెంట్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, సీనియర్ పీవోలు సింగు శ్రీనివాస్, వి. రామేశ్వరరరావు, డి. నరేష్, సాయిశేత్వ, చంద్రకిరణ్, వంశీకృష్ణ, సాయిమౌనిక, మధు, నర్సింహారావు, షాబుద్దీన్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21 :**



మణుగూరు మండలంలోని ఉడతనేనిగుంపు గ్రామంలో మండల వ్యవసాయశాఖ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణ్‌రావులు సోమవారం రైతుల పొలాలను సందర్శించి వరి పొలాల్లో అజోల్లా వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, శ్రీను, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లిఖార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 21 :**

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు సోమవారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ పాల్గొని బర్త్‌డే కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు శివసైదులు, కూరపాటి సౌజన్య, చైతన్య, రాంరెడ్డి, కుర్రం రవి, గాండ్ల సురేష్, మానస, సాంబ, రహీమ్‌పాషా, సీతయ్య, కృష్ణ, త్రిమూర్తి, అప్పారావు, నర్సింహా, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# 23 న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

.నూతనకల్.. జూలై 21 ప్రభాతవార్త.

.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పరిరక్షించాలని, కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23 వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని పీడీఎస్యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, విద్యారంగాన్ని మొత్తం కార్పొరేట్ వ్యక్తులకు దారా దత్తం చేసిందని అన్నారు.విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు




చేస్తామని,ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని,ప్రభుత్వ విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్నటువంటి అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను భర్తీ చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినప్పటికీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం విద్యారంగ సమస్యల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు, తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం దారుణం అని అన్నారు.ఈ నెల 23వ తేదీన విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న విద్యాసంస్థల బంద్ కు విద్యార్థులు,తల్లిదండ్రులు, మేధావులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు బన్నీ, మనోజ్, సాయి, విష్ణు, హరి, సురేష్, వీరన్న, వెంకటేష్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో రిటైర్డ్ టీచర్ జంగిలి ఉపేందర్ రావు

నాగారం జూలై 21 ప్రభాత వార్త

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిలి ఉపేందర్ రావు సామాజిక సేవ లోముందున్నాడు.ఫణిగిరి నుండి వర్ధమానుకోట కు వెళ్లే దొనక బాట గుంతలు ఏర్పడి, రైతులు,యువకులు, ఇబ్బందులు పడుతున్నారని తెలియగానే వెంటనే స్పందించిన ఆయన 50 వేల రూపాయల వ్యయం తో మొరం పోయించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టిన ఊరు కోసం కుల మత భేదం లేకుండా సామాజిక సేవ చేసే అవకాశం దక్కడం నా అదృష్టంగా భావిస్తున్నానని అని అన్నారు.రైతుల కు సేవ చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. తన స్వంత ఖర్చులతో మొరం పోయించిన సందర్భంగా రైతులు, యువకులు, హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజి సింగిల్ విండో చైర్మన్ గుంట కండ్ల అశోక్ రెడ్డి మాజీ సర్పంచ్



సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ నాగు సరస్వతి వెంకన్న, పెరమళ్ళ జాన్ వెస్లీ, మామిడి కృష్ణ, కల్లెట్లపల్లి రాములు, సూరయ్య, తిగుళ్ల వెంకన్న, తిగుళ్ల సురేష్, రామ్మూర్తి, బుక్కరాజు సోమయ్య, గట్టు రవి, ఎర్ర సాయిలు, ఆకారపు సోమయ్య, వెంకటయ్య, జన్నయ్య, జయ రాములు, కడారి సోమ నరసయ్య , రావుల లింగయ్య, మేడ సోమయ్య, ఎస్కే రఫీ, వేముల యాదగిరి, బత్తుల రామలింగయ్య, యాకూబ్ బిలి, వల్లాల రామయ్య, వంగూరి ఆవులయ్య, యాదవ సంఘం యువకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం రూరల్ పోలీసులకు ఫిర్యాదు

మిర్యాలగూడ. జూలై 21 ప్రభాతవార్త



హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ బస్టాండ్ కు చేరుకున్న స్నేహితుని అతని తండ్రిని బైక్ పై తీసుకొచ్చేందుకు అని స్వగ్రామం నుంచి బయలుదేరిన యువకుడు అదృశ్యమైన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగు చూసింది. రూరల్ పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలం కొత్తపేటకు చెందిన కుర్ర సందీప్ కు ఈనెల 19వ తేదీ రాత్రి 9.30 గంటలకు గ్రామానికి చెందిన షేక్ సమీర్ ఫోన్ చేసి తనతో పాటు తన తండ్రి పికప్ చేసుకోవాలని సందీప్ ను కోరారు. ఈ క్రమంలో సందీప్ తన పక్కింటి వ్యక్తి మధు బైక్ పై మిర్యాలగూడ కు బయలుదేరారు. అయితే బస్టాండుకు వెళ్లకుండా తన కుమారుడు అదృశ్యమయ్యాడని యువకుని తల్లి కుర్ర ఉమా ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ ఐ లక్ష్మయ్య తెలిపారు

# శతాధిక వృద్ధురాలు చాంది మృతి

మిర్యాలగూడ. జూలై 21 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం జంకుతండకు చెందిన శతాధిక వృద్ధురాలు దానవత్ చాంది(105) సాయంత్రం మృతి చెందారు.మృతురాలు చాంది కి నలుగురు కూతుళ్ళు కుమారుడు ఉన్నారు.తండాలో అందరికంటే పెద్ద వయస్సు తో పాటు అత్యధిక కాలం జీవించిన వృద్ధురాలిగా పేరు గడించారు.ఆమె మృతి పట్ల బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్ నాయక్ సంతాపం తెలిపారు.

# వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులుగా అయితగోని శ్రీనివాస్.

సూర్యాపేట టౌన్, జూలై 21, ప్రభాతవార్త;



వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం తెలంగాణ, సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా అయితగోని శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆదివారం రాత్రి గాంధీనగర్ సమీపంలోని కేపీఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా శాఖ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గంధం రంగారావు, కోశాధికారిగా సన్నీల్ల యాదయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా పార్వతిలను ఎన్నుకున్నారు. నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు జె. చంద్రయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించగా అబ్జర్వర్ లుగా తాళ్ల శ్రీనివాస్, శక్రు నాయక్, వెంకటరత్నంలు వ్యవహరించారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి, వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు

# ఎల్ఓసి చెక్కు అందజేత

చౌటుప్పల్, జూలై 21 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన సొప్పరి యాదయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ.2.50 లక్షల ఎల్ఓసీ చెక్కును సోమవారం మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధయనక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ, సీనియర్ నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్, బక్క శ్రీనాథ్, వీరమల్ల సత్తయ్యగౌడ్, సుర్కంటి బాలక్రిష్టారెడ్డి, పాలకుర్ల సాయి, కిషోర్, సొప్పర శంకర్ తదితరులున్నారు.



# కేజీబీవీలో ఇంటర్ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

.మోతె .. జూలై 21 ప్రభాతవార్త..




మోతె మండల కేంద్రంలోని కేజీబీవీ లో నేడు ఇంటర్ ప్రవేశాలకు మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రత్యేక అధికారి క్రాంతి కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 26 సంవత్సరానికి గాను ఈ నెల 22 న యం.పి .హెచ్. డబ్ల్యూ, (బాలికలు) యంఎల్ టి వోకేషనల్ కోర్సులకు కొన్ని సీట్లు అందుబాటులో ఉన్నాయని, వాటికి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

భువనగిరి ,జూలై 21 ప్రభాతవార్త;



ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం తక్కువనమోదైనా.. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని,అన్ని విభాగాలు అప్రమత్తం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం ఆయన హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని,వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూం నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీంలను పంపించడం జరుగుతుందన్నారు.జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని, గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,పీహెచ్ సీ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారు.పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని, కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటనకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రతీ రోజు కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి రిపోర్టును అందించాలని సీఎస్ ను సీఎం ఆదేశించారు.2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచామన్నారు.యూరియా స్టాక్ కు సంబంధించి ప్రతీ ఎరువుల షాప్ దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై డిస్ ప్లే చేయాలని,స్టాక్ డిటైల్స్ ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోండి రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు .శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని ఏమి కోరారు.ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని,రేషన్ కార్డ పంపిణీ నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా వైద్యాధికారి మనోహర్, సివిల్ సప్లై అధికారి రోజా రాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిరసన దీక్ష విరమణ

దమ్మపేట రూరల్ జూలై 21 ప్రభాతవార్త :

దమ్మపేట బస్టాండ్ పెట్రోల్ బంకు నిర్మాణం వద్దని చేపట్టిన రిలే నిరాహార దీక్షను డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి నిమ్మరసం ఇచ్చి విసుమింప చేశారు. పెట్రోల్ బంకు నిర్మాణంలో మార్పులను చేపట్టి బస్టాండ్ అభివృద్ధి చేస్తామని అలాగే బస్ సర్వీసులు పెంచుతామని ఆమె తెలిపారు. రిలే నిరాహార దీక్ష చేస్తున్న సభ్యులు దీనికి అంగీకారం తెలపడంతో ఆమె



నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. దీంతో గత కొన్ని రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు తెరపడింది.

# సిపిఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పిలుపు**

అశ్వారావుపేట రూరల్, జ్యూలై 21 ప్రభాతవార్త:

నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో ఈనెల 26, 27 తేదీలలో జరగనున్న సిపిఐ 3 వ జిల్లా మహాసభ లను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక శ్రీ శ్రీ కల్యాణవేదికలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోనే నాటి సాయుధ పోరాటంలో తర్వాత పోడు, ప్రభుత్వ భూములు సుమారు 24 లక్షల ఎకరాలు ప్రజలకు సాగు భూమిగా అందించడంలో సిపిఐదే ప్రధాన పాత్ర అన్నారు. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ మహాసభలు జ్యూలై 26, 27 తేదీలలో నిర్వహించడానికి నిర్ణయించి ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడమైనదన్నారు. భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన కోసం, సకల



రంగాల్లో జిల్లా సమ్మిళిత అభివృద్ధి సాధన కోసం రానున్న మూడు సంవత్సరాల కార్యాచరణ నిమిత్తం అశ్వారావుపేటలోని శ్రీ శ్రీ కళ్యాణ వేదికలో సిపిఐ మూడవ జిల్లా మహాసభలను జరుపుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ సలీం, నారాటి ప్రసాద్, రామకృష్ణ, పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, సయ్యద్ జాకీర్, చీపుర్ల సత్యవతి, గద్ద సూర్యకుమారి, షేక్ రిజ్వాన, పి చెన్నారావు, షేక్ అబ్బాస్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రేగా కాంతారావును పరామర్శించిన పొదెం వీరయ్య

కరకగూడెం, ప్రభాతవార్త:

పినపాక మాజీ శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుని ఇటీవల తల్లి మృతిచెందిన విషయం తెలుసుకొని, సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య కరకగూడెం మండలం రేగా స్వగ్రామం కుర్నవల్లి లో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతిరాల



రవికుమార్ ,రౌతు నర్సింహా రావు ,కోలపూడి వరుణ్, వాసిరెడ్డి సాంబ శివ రావు తదితరులు పాల్గొన్నారు.

# కట్టం సాయి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దానసరి సూర్య**

పినపాక ప్రభాతవార్త:

జానంపేట గ్రామానికి చెందిన కట్టం సాయి రాఘవ గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందాడు. కట్టం సాయి జ్ఞాపకార్థం గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాల వద్ద "ఐ లవ్ జానంపేట" స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయగా,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య హాజరై కట్టం సాయి రాఘవ గుర్తుగా ఏర్పాటు చేసిన ..ఐ లవ్ యు జానంపేట స్మారక చిహ్నాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుట్టిన ఊరిపై ప్రేమను చాటుకోవడానికి ఎన్నో మార్గాలుంటాయని ఆ ప్రేమను శాశ్వతంగా నిలిపే ఒక కలను స్నేహితులు, కుటుంబ సభ్యులు కలిసి సాకారం చేయడం అభినందనీయం అన్నారు. సాయి రాఘవ చిరకాల స్వప్నం,నేడు ఆయన మిత్రులు,కుటుంబ సభ్యులు సహకారంతో నిజమైంది అని అన్నారు. కట్టం సాయి రాఘవకు తన గ్రామం జానంపేట అంటే ఎనలేని ప్రేమ అని తన



ఊరికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉండాలని, గ్రామస్తులందరూ గర్వపడేలా ఒక అందమైన సెల్ఫీ పాయింట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన ఆకాంక్షించేవారన్నారు.నేడు ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయం మాత్రం స్నేహితుల రూపంలో బ్రతికే ఉందన్నారు.సాయి రాఘవ జ్ఞాపకాలను పదికాలాలపాటు పదిలంగా ఉంచాలనే సంకల్పంతో ఆయన కుటుంబ సభ్యులు, మిత్రులు ముందుకు రావడం విశేషం అన్నారు. కార్యక్రమానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు దనసరి సూర్యకు సాయి కుటుంబ సభ్యులు స్నేహితులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం యువజన నాయకులు పొనుగోటి చంద్రరావు,ప్రసాద్ చంటి,సాయి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ " తరం " షార్ట్ ఫిలిం ప్రారంభం..

కొణిజర్ల జూలై 21 ప్రభాతవార్త :

నేటి సమాజంలో యువత ఉన్నత భవిష్యత్తు సాకారం కోసం కెరీర్ అంటూ సరైన వయసులో పెళ్లి చేసుకోకపోవడంతో, వారి తల్లిదండ్రుల అంతర్మధనాన్ని తెలిపే నూతన కథాంశంతో ప్రముఖ రచయిత, డైరెక్టర్ మొగిలి గుణకర్ సారథ్యంలో రూపొందుతున్న ఈ "తరం "అను షార్ట్ ఫిలింను మండల పరిధిలో పెద్దగోపతి గ్రామంలో సోమవారం ప్రారంభించినారు,ఇట్టి సినిమాలో ప్రముఖ హాస్య నటుడు, నిర్మాత, వ్యాఖ్యత మొగిలి, సహజ నటి వైదేహి,లు ప్రధాన పాత్రదారులుగా ఉండగా రవి తోస్ కో డైరెక్టర్గా, డిఓపి. జి ఉదయ్, ప్రొడక్షన్ మేనేజర్ నాగసాయి,



తదితరులు ఆయా పాత్రలు పోసిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బలిజి రమేష్, బొడ్డు రాంబాబు,బొడ్డు నరసింహారావు,యమాల ప్రసాద్,ఇజ్జగాని శ్రీను, బలమాల ప్రభాకర్,బుద్దా రాయప్ప,గుండ్ల తిరుపతిరావు,పెరిక కృష్ణ, తదితరులు ఉన్నారు.

# సిపిఐ జిల్లా సమితి సిపిఐ సభ్యులుగా పాపినేని,ఉంగరాల

కారేపల్లి జూలై 21ప్రభాతవార్త :

మధిర పట్టణంలో ఈనెల 19,20 తేదీల్లో జరిగిన సిపిఐ 23వ జిల్లా మహాసభల్లో కారేపల్లి మండలం నుంచి సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా, మండల కార్యదర్శిగా ఉన్న పాపినేని సత్యనారాయణ, బాజుమల్లాయి గూడెం గ్రామానికి చెందిన ఉంగరాల సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ తెలిపారు. సింగరేణి మండలంలో పార్టీ విస్తరణకు కృషి చేయాలని, ప్రజా సమస్యలపై ఉద్యమాలకు వారు నాయకత్వం వహించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి మండలంలో సిపిఐ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పోరాడుతామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ మరిన్ని స్థానాలు సాధించే దశలో కార్యకర్తలు కృషి చేయాలన్నారు.




# నేడు బిటీ రోడ్లు ప్రారంభోత్సవం

దమ్మపేట రూరల్ జూలై 21 ప్రభాతవార్త :



నేడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రూ: 8.42 లక్షల బిటీ రోడ్లను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు లింగాలపల్లి, బొగ్గం వారి గుంపు ,బిటి రోడ్డు 9:30 గంటలకు రామచంద్రపురం, లింగాలపల్లి బిటీ రోడ్డు 10 గంటలకు తాటి సుబ్బన్న గూడెం, చలమప్ప గూడెం బిటి రోడ్డు చలమప్ప గూడెం, తొట్టి పంపు 11:30 గంటలకు గుండె పట్వారి గూడెం, సీతారాంపురం బిటి రోడ్డు 11:30 గంటలకు చంద్రపాలెం బిటి రోడ్డును వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించనున్నారు. అనంతరం పట్వారిగూడెం రైతు వేదిక నందు పట్వారిగూడెం, జగ్గారం, బాలరాజు గూడెం, అంకంపాలెం, ఆర్లపెంట, గ్రామపంచాయతీల లబ్ధిదారుల రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

# బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను ఖండిరచిన తుమ్మా రాంబాబు

అశ్వారావుపేట రూరల్, జ్యూలై 21 ప్రభాతవార్త:

మండలంలోని నారంవారిగూడెం కాలనీలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం టిఆర్ఎస్ నాయకులను బిఆర్ఎస్‌లోకి చేర్చుకొని, కాంగ్రెస్ పార్టీ వాళ్లు చేరినట్లు చేసిన తప్పుడు ప్రచారాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మా రాంబాబు ఖండిరచారు. సోమవారం పేటలో జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ మీ మాటలు మోసపూరిత మాటలు అని గ్రహించారు కాబట్టే మిమ్మల్ని మీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించారని అన్నారు. నారంవారిగూడెం కాలనీలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వడం జరిగిందని, పామాయిల్ ఫ్యాక్టరీలకు విద్యుత్ మా ప్రభుత్వంలో ఇచ్చాము అని చెప్పుకుంటున్నారు అసలు ఆ ఫ్యాక్టరీలు తీసుకొచ్చింది మా కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో జలగం వెంకట్రావు నాయకత్వంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరిగిందన్నారు. మీ ప్రభుత్వంలో దళిత బంధు పేరుతో కమిషన్లు దోచుకొని ఎన్నో అక్రమాలు చేశారని అన్నారు. మీ ప్రభుత్వంలో పది సంవత్సరాల్లో కనీసం ఒక్కరికైనా రేషన్ కార్డులు ఇచ్చారా అని ప్రశ్నించారు. మా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తూ ప్రజా సంక్షేమాన్ని అమలు చేస్తున్నామన్నారు. మేము రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో చక్కటి పరిపాలన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందేలా చూస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. మీరు మీ తప్పుడు ప్రచారాలు వల్ల మోసపూరిత మాటలతో ప్రజలని నమ్మించాలని చూస్తే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నారంవారిగూడెం కాలనీ గ్రామస్తులు, పార్టీ నాయకులు, మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ గూడూరు రమణారెడ్డికి సిపిఎం విప్లవ జోహార్లు..

## - సీనియర్ సిపిఎం నాయకులు గూడూరు రమణారెడ్డి గుండెపోటుతో మృతి





**కొణిజర్ల జూలై 21 ప్రభాతవార్త:**

మండల పరిధిలో రెడ్డిగూడెం గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ గూడూరు రమణారెడ్డి (వయసు 54)సోమవారం ఉదయం 8 గంటల సమయంలో ఖమ్మం బైపాస్ రోడ్డులో గుండెపోటుతో మరణించారు.మృతి విషయం తెలుసుకున్న స్థానిక సిపిఎం పార్టీ నాయకత్వం వారి స్వగృహానికి చేరుకొని కామ్రేడ్ రమణారెడ్డి భౌతిక ఖాయంపై పార్టీ పతాకాన్ని ఉంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,వారి కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ చెరుకుమల్లి కుటుంబరావు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ రమణారెడ్డి మృతి చాలా బాధాకరం,కుటుంబానికి, పార్టీకి తీరని లోటని,కామ్రేడ్ రమణా రెడ్డి చిన్నతనం నుండే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పట్ల ఆకర్షితులై విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ లోను, యువజనుడుగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య( డివైఎఫ్ఐ ) లో చురుకైన కార్యకర్త గా పనిచేశారని, రెడ్డిగూడెం గ్రామ శాఖకు కార్యదర్శిగా పనిచేశారని, ఆయనకు భార్య,కుమారుడు కూతురు ఉన్నారు. మార్క్సిజం పట్ల ఎర్రజెండా ఎడల అచంచల విశ్వాసాన్ని కనపరిచేవారని, పార్టీ కార్యకలాపాలలో అత్యంత సులువుగా పాల్గొనేవాడని, ఖమ్మం జిల్లాలో పార్టీ తలపెట్టిన పలు కార్యక్రమాలు మహాప్రస్థానం తమ్మినేని పాదయాత్రలో గాని, మండల స్థాయిలో సైకిల్ ర్యాలీలు గాని, మోటార్ సైకిల్ ర్యాలీలో కానీ రమణా రెడ్డి విధిగా హాజరయ్యేవారని, దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కొరకు జరిగిన వెయ్యి మంది కార్యకర్తల పాదయాత్రలో కామ్రేడ్ గూడూరు రమణారెడ్డి దుమ్ముగూడెం నుంచి పాలేరు వరకు పాదయాత్ర లో పాల్గొన్నారని ఈ సందర్భంగా గుర్తు చేసి అయన సేవలు కొనియాడారు.నివాళులర్పించిన వారిలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, పార్టీ మండల కమిటీ సభ్యులు బోయినపల్లి శ్రీనివాసరావు, జోనబోయిన అంజయ్య, తాతా పద్మ, కొండ వనమాల గ్రామ శాఖ కార్యదర్శి ఉప్పర్ల రమేష్, పార్టీ నాయకులు తాతా నాగేశ్వరరావు, చెరుకుమల్లి పురుషోత్తం, లింగాల దాసు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ

***తల్లాడ, జులై 21, ప్రభాతవార్త:***



తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామంలో సోమవారం బిజెపి మండల అధ్యక్షులు చల్లానాగులు, బూత్ అధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి , పెద్ద బస్విరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం చేయాలని పార్టీ యొక్క దిశ నిర్దేశాలను వివరిస్తూ, నాయకులలో చైతన్యాన్ని కల్పిస్తూ, నరేంద్ర మోడీ ఆశయ సాధనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గాదె కృష్ణరావు, మండల ప్రధాన కార్యదర్శులు పెరిక కిరణ్, రాయల రమేష్, సీనియర్ నాయకులు, కోశాధికారి ఉద్దానపూడి శ్రీనివాస్ రావు, పులి వెంకటేశ్వర్లు, వేమారెడ్డి, మహిళా ఉపాధ్యక్షులు శారదా, మండల ఉపాధ్యక్షులు గొలమండల నరేష్, మాజీ ఉపాధ్యక్షులు సంగీతం సాయి చందు, నాయకులు వేము అశోక్. మర్శకట్ల బాబురావు, సమ్మెట రాంబాబు. సి హెచ్ నర్సింహారావు, శ్రీహరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘ నాయకులు కట్ల సంతోష్ నుంచి రూ.5వేలు ఆర్థిక సహాయం

**వైరా జులై 21 ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఇల్లు రాలేదని మనస్థాపంతో ఆత్మహత్య ప్రయత్నం చేసుకొని హాస్పటల్లో చికిత్స పొందుతున్న కట్ల నాని నీ పరామర్శించిన మున్నూరు కాపు సంఘ నాయకులు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా మేము చేస్తాము అని ఎమ్మెల్యేతో ఫోన్ మాట్లాడించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు మున్నూరు కాపు సంఘం మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం కట్ల సంతోష్ రూ.5000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కట్ల రంగారావు, పోలూరి రాము, మహేష్,ఆది శ్రీకాంత్ పాల్గొన్నారు..

# టీయూడబ్ల్యూజే ఐజేయు మహాసభను జయప్రదం చేయండి..

## - జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబురావు

**కొణిజర్ల జూలై 21 ప్రభాతవార్త:**






ఖమ్మం జిల్లా, వైరా నియోజకవర్గ కేంద్రం,వైరాలో ఈ నెల 24న స్వామి అయ్యప్ప దేవాలయ సమీపంలో గల శబరి గార్డెన్ లో జరగనున్న టీయూడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా నాల్గవ మహాసభను జర్నలిస్టులు యూనియన్ నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు సీనియర్ జర్నలిస్టు ఎం బాబురావు సోమవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఈ మహాసభల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అనేకమైనటువంటి చర్చ కార్యక్రమాలు జరగనున్న సందర్భంగా, ప్రతి ఒక్క యూనియన్ బాధ్యులు జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై ప్రతి ఒక్క జర్నలిస్టుని ఈ సభకు తరలించే విధంగా ముఖ్య బాధ్యులు కృషి చేయాలని ఆయన కోరారు.ప్రధానంగా జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు, విద్య వైద్యం వివిధ రంగాలలో అవకాశాలు తదితర అంశాలపై యూనియన్ నేతలు కూలంకుషంగా చర్చించడం జరుగుతుందని వారు తెలియజేశారు.భవిష్యత్తులో వాటిని సాధించుకునే దిశగా అనేకమైనటువంటి పోరాటాలకు శ్రీకారం చుట్టాలనితమ న్యాయమైన డిమాండ్లను సాధించుకునే దిశగా జర్నలిస్టులు ముందుకు సాగాల్సిన పరిస్థితులు ఉన్నాయని చెప్పారు.ఇటువంటి పరిస్థితుల్లో జరగనున్నటువంటి ఈ మహాసభకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,స్థానిక శాసనసభ్యులుమాలోత్ రాందాస్ నాయక్,యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీ విరావత్ అల్లి,కే రామ్ నారాయణ,తో పాటు పలువురు రాష్ట్ర యూనియన్ నేతలు జిల్లా నాయకులు జిల్లా ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీలకు చెందినటువంటి ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారని వారు తెలియజేశారు.ఈ మహాసభను ప్రతి ఒక్క జర్నలిస్టు యూనియన్ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని మండల కేంద్రాలు నియోజకవర్గ కేంద్రాలు జిల్లా కేంద్రాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ మహాసభను విజయవంతం చేయాల్సిందిగా బాబురావు విజ్ఞాపన చేశారు.మహాసభలు జయప్రదం కోరుతూ మండల కేంద్రమైన కొనిజర్లలో యూనియన్ నాయకులు ర్యాలీ నిర్వహించడంతోపాటు ప్రధాన మండలంలోని వివిధ కేంద్రాలలో స్వాగత బ్యానర్లు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలియజేశారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# వానాకాలం పంటలలో యాంత్రీకరణపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

## - పాలిచ్చు పశువులలో వచ్చే వ్యాధుల నివారణపై శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన

## - కామేపల్లి ఏవో బి.తారాదేవి

**కామేపల్లి, జూలై 21 ప్రభాతవార్త:**



కామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి, కొమ్మినేపల్లి, పాతలింగాల రైతు వేదికలలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ను మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి సోమవారం తెలిపారు. వానకాలం పంటలలో యాంత్రీకరణ,పాలిచ్చు పశువులలో వచ్చే వ్యాధులు, నివారణ,ఆయిల్ పామ్ పంటల సాగు,యాజ మాన్య పద్ధతులు పై రైతులకు శాస్త్రవేత్తలు పలు సలహాలు, సూచనలు చేస్తారని తెలిపారు. రైతులు వీడియో కాన్ఫరెన్స్ కు హాజరు కావాలని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు తమ సందేహాలను కూడా నివృత్తి చేసుకోవచ్చునని ఏవో తారా దేవి తెలిపారు.

# ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కావు

## - వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**వైరా జులై 21 ప్రభాతవార్త:**



వైరా మున్సిపాలిటీ పరిధిలో కట్ల నాగరాజు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అతని పేరు ఇల్లు మంజూరు కాలేదని విషయం తెలుసుకొని మనస్థాపానికి గురై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ క్యాంప్ ఆఫీస్ ఎదురుగా నిన్న ఆత్మహత్యకు ప్రయత్నం చేసి చికిత్స పొందుతున్న హాస్పిటల్ కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు పరామర్శించమని వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ ఫోన్లో ఆదేశించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ బృందం హాస్పిటల్ కి చేరుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ కట్ల నాగరాజుతో వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ తో ఫోన్లో మాట్లాడించారు.ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆత్మహత్య చేసుకున్న బాధితులతో ఫోన్లో మాట్లాడుతూ ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కావని,గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎవరికి ఇల్లు ఇవ్వకపోవడం వల్ల కొంత ఒత్తిడి ఉన్నదని ఇందిరమ్మ ఇల్లు అనే కార్యక్రమం నిరంతర ప్రక్రియని కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు ఇప్పిచ్చే ఏర్పాటు చేస్తానని బాధితుడు కట్ల నాగరాజుకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భరోసా ఇచ్చారు.అనంతరం అతని వివరాలు సేకరించాలని టిపిపిసి కట్ల రంగారావు,కట్ల సంతోష్, కట్ల నాగరాజు, షేక్ కన్వర్ ముదిగొండలో మహేష్, పోలూరు రాము తదితరులు పాల్గొన్నారు.

# రుద్రాక్షపల్లిలో బోనాలు సంబరాలు...

**- మహిళలతో కలిసి భోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట**



సత్తుపల్లి జూలై 21 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ప్రతి యాట ఆషాడమాసం నెలలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు పండుగ జరుపుకుంటుంటారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ అమ్మవారికి తెలంగాణ పల్లెల్లో సాంప్రదాయ పండగ గా జరుపుకునే ఈ బోనాల పండుగ ప్రతి ఇంటి నుంచి మహిళ బోనమెత్తుకొని అమ్మవారికి సమర్పిస్తూ వారి మొక్కులు చెల్లించుకుంటారు. సత్తుపల్లి మండలం రుద్రాక్ష పల్లి గ్రామంలో సోమవారం గ్రామ మహిళలు పెద్ద ఎత్తున హాజరై బోనాలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్లు హాజరై నారు. మహిళలతో పాటు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద బోనం ఎత్తుకొని సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజల రాణి, కాంగ్రెస్ నాయకులు గాదే చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు,మానుకోట ప్రసాద్, బత్తుల భరత్ కుమార్, పలువురు పార్టీ నాయకులు మహిళలు హాజరైన వారిలో ఉన్నారు.




# సత్తుపల్లిలో ఏఐసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు...

**- వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే దంపతులు...**



సత్తుపల్లి జూలై 21 ప్రభాతవార్త : జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యులు, మల్లికార్జున ఖర్గే 83వ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ర్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి మిఠాయిలు పంచిపెట్టారు. పుట్టిన రోజు సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఎమ్మెల్యే దంపతులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిర్విరామ సేవకుడు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే మల్లికార్జున కరిగే కి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సత్తుపల్లి మండల,పట్టణ,కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నకేశవరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి , పింగళి శామ్యూల్, కమలపాషా, మానుకోట ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు..

# గ్రామాధ్యక్షుడిగా ఏగుపాటి రాంబాబు

**- యర్రబోయినపల్లిలో 26 మంది సభ్యులతో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక**

కల్లూరు, జూలై 21, ప్రభాతవార్త:



యర్రబోయినపల్లి గ్రామపంచాయతీ నందు సీనియర్ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. 26 మంది సభ్యులతో కూడిన గ్రామ కమిటీలో గ్రామ అధ్యక్షుడిగా ఏగుపాటి రాంబాబుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బీరవల్లి రవి, నేరెళ్ల రాము. ప్రధాన కార్యదర్శిగా నల్లగట్ల సత్యానందం, కొలికపోగు కృష్ణ. కోశాధికారిగా కోట నాగరాజు ను మిగతా 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన గ్రామ అధ్యక్షుడిగా ఎన్నికైన ఏగుపాటి రాంబాబు మాట్లాడుతూ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నేతల మద్దతుతో గ్రామాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. గ్రామంలో పార్టీ అభివృద్ధికి కీలకమైన అధ్యక్ష పదవికి తనని ఎన్నుకోవడంలో వారికి ఉన్న నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో వమ్ము చేయనని అన్నారు. తాత ముత్తాతల నుండి తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఉందని ఇకపై అదే నమ్మకంతో పార్టీ కోసం పనిచేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం సీనియర్ నేతల సహకారంతో పనిచేస్తానని తెలిపారు.

# సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా దండు



సత్తుపల్లి జూలై 21 ప్రభాతవార్త : సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా దండు ఆది నారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. సిపిఐ 23వ మహాసభలు మధిరలో 19 20 తేదీల్లో పోటు ప్రసాద్ నగర్ లో నిర్వహించడం జరిగిందని ఈ మహాసభల్లో 95 మంది కౌన్సిల్ సభ్యులు 29 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు సత్తుపల్లి నుండి దండు ఆదినారాయణ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నట్లు దండి సురేష్ సోమవారం తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రాంతంలో పార్టీ విస్తరణ కోసం ప్రజా సంఘాల నిర్మాణం కోసం అనేక ఉద్యమాలు పోరాటం నిర్వహించిన నేపథ్యంలో దండు ఆదినారాయణ ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ పార్టీ తనకిచ్చిన బాధ్యతను పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సంఘాల నిర్మాణం కోసం సత్తుపల్లి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అవకాశం కల్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కోణంనేని సాంబశివరావు కి జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావుకి జిల్లా కార్యదర్శి దండి సురేష్ కి జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి కి సింగ్ నరసింహారావుకి కృతజ్ఞతలు తెలిపారు.

# బీటెక్ ఫలితాల్లో సాయిస్ఫూర్తి కాలేజీ అగ్రస్థానం...

**- విద్యార్థుల్ని అభినందించిన కళాశాల చైర్మన్, ఎంపీ పార్థసారధి రెడ్డి**



సత్తుపల్లి జూలై 21 ప్రభాతవార్త : బిటెక్ నాలుగవసంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాలు సోమవారం జవహర్ లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీ( జే ఎన్ టి యు )హైదరాబాద్ వారు ప్రకటించిన ఫలితాల్లో బి గంగారం, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచి కళాశాల ఘనతను పునరావృతం చేసారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి తెలియజేసారు. విద్యార్థిని విద్యార్థులు బ్రాంచీలు వారీగా సాధించిన ఫలితాలు ఈ విధంగా ఉన్నాయని ప్రిన్సిపాల్ సోమవారం పత్రికలకు వెల్లడించారు. ట్రిపుల్ ఈ (ఈఈఈ) వాడవల్లి అనూష 8.50,80 నిమ్మటూరి హేమమాళవిక 8.31,78.1 , మెకానికల్ ఇంజనీరింగ్‌లో దేవత మోక్షిత్ 8.88,83.8 చిన్ని. స్వాతి 8.69,81.9, ఈసిఈ లో ఖమ్మంపాటి.నవ్య 8.88,83.8.7, రాజులపాటి.శ్రావణి 8.88, 83.8 ,గోనెల.స్వాతి 8.69,81.9 ,కొత్తూరు. చంద్రిక 8.69, 81.9, సియస్‌సిలో పానుగంటి అభినయ 9.25, 87.5 ,అన్నవరపుప్రణయ్ కుమార్ 8.88, 83.8 , సియస్ యం ( సి ఎస్ ఈ )( ఏ ఐ ఎమ్ ఎల్) లో కడెం.నవ్య 8.69,81.9, ముదరకొల కీర్తి ప్రియ 8.69,81.9, బండిబేబీ. షాలిని 8.50,80 ,సయ్యద్.రుమానాత్రహీన్ 8.50,80 , సెమిస్టర్ గ్రేడ్ పాయింట్అవేరేజ్( ఎస్ జి పి ఏ )తో బ్రాంచీల వారీగా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ శేష రత్నకుమారి తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద లు వర్చువల్ గా మాట్లాడుతూ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు విద్యార్థినీ,విద్యార్థుల కృషి అభినందనీయమని అన్నారు.కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ పరిధిలో మంచి అకాడమిక్ ఎక్సలెన్స్ ను సాధించే బహుకొద్ది కళాశాలల్లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల అని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. కళాశాల పరీక్షల విభాగాధిపతి డాక్టర్ పాముల.శేఖర్ బాబు మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను అభినందించారు. అన్నిఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

# ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రారంభం

పెనుబల్లి, జూలై 21, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం తో పాటు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం పెనుబల్లి మండలం వి.యం. బంజరు గ్రామపంచాయతీ పరిధిలో గల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ పథకాలు అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులను కలుసుకొని వారికి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులు వస్తున్నాయా.. లేదా.. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి గడప గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పథకాలు ఫ్రీ బస్సు, రైతు బోనస్, రుణమాఫీ, ఆత్మీయ భరోసా, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, 500 గ్యాస్ సిలిండర్ తదితర పథకాల గురించి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వి.ఎం.బంజరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోగినేని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేకతోట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, నంగా నిరంజన్ గౌడ్, భూక్య పుల్లయ్య, ఆచంటి శ్రీనివాసరావు, వంగా వెంకటేశ్వరావు, భూక్య ప్రసాద్, మాజీ సర్పంచ్ భూక్య పంతులి, మాజీ ఎంపీటీసీ వంగా ఝాన్సీ నిరంజన్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వంగా విజయ కుమారి, చదరాశిపల్లి అంకమరావు, తేజవత్ బాజి నాయక్, భూక్య హాము, తురపాటి సింహాద్రి, పర్వతం గంగరాజు, చదరాశిపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు ను పరామర్శించిన మాజీ ఎంపీ నామ



కల్లూరు, జూలై 21, ప్రభాతవార్త: కల్లూరు మండలం, ముచ్చవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగవరపు వెంకటేశ్వరరావు (శ్రీను) తండ్రి గంగవరపు సూర్యనారాయణ సోమవారం ఉదయం మృతిచెందారు. ఇట్టి విషయం తెలిసిన వెంటనే బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు చరవాణి ద్వారా వెంకటేశ్వరరావు (శ్రీను)ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, సూర్యనారాయణ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

**- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**


**- ఐడీవోసీ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం, జూలై 21 - ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఖమ్మం జిల్లా కేంద్రం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వివేకానంద, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ధనసరి అనసూయ (సీతక్క), వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు అధికారులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వర్షాకాలం అయినందున జిల్లా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తాగునీటి ప్రాజెక్టులు, చెరువులలో నీటి నిల్వలు స్థాయి వినియోగం, వానాకాలం సీజన్ లో వ్యవసాయ సాగు, యూరియా నిల్వలు, ఎరువులు కొరత లేకుండా సమకూర్చడం, ప్రతి ఫర్టిలైజర్ షాపును తనిఖీలు చేపట్టి ఆయా షాపులలో ఉన్న నిల్వలు, నోటీస్ బోర్డులపై ఉంచిన వివరాల పరిశీలన చేసి పక్కదారి పట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జన జీవనానికి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్, రహదారులు తెగిపోకుండా తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ నెల నుండి ఇప్పటివరకు వర్షపాతం తక్కువగా నమోదైనప్పటికీ గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని, వాతావరణ సూచనలకు అనుగుణంగా జిల్లాలలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, జిల్లాలలో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. గిరిజనులు అంటూ వ్యాధుల బారిన పడకుండా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని, పశువులకు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుత నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో నివేదికను అందించాలని తెలిపారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని సాగునీటికి సంబంధించి నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలో ప్రథమ స్థానంలో నిలిచామని తెలిపారు. యూరియా స్టాక్ కు సంబంధించి ప్రతి ఎరువుల షాపు వద్ద స్టాక్ వివరాలు తెలిసేలా బోర్డుపై ప్రదర్శించాలని, ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ఎరువుల కొరత ఉన్నట్లు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని, ఈ విషయంపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా కావలసినంత అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, రైతు సంక్షేమమే అన్నిటికన్నా ముఖ్యమని తెలిపారు. ఎరువులకు సంబంధించి ఫిర్యాదుల కొరకు ప్రతి జిల్లాలో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయని, ఈ కార్డుల ద్వారా దాదాపు 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. గతంలో చౌక ధరల దుకాణాలపై ప్రజలకు ఆసక్తి ఉండేది కాదని, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో రేషన్ కార్డు, చౌక ధరల దుకాణం విలువ పెరిగిందని, 3 నెలల సన్న బియ్యం ఒకేసారి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ నెల 25 నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాలలో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, శాసన




సభ్యులు, జిల్లా ఇన్చార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని, జిల్లా కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ తగు చర్యలు తీసుకోవాలని, ప్రతి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బంది ఖాళీలను పరిశీలించి అవసరమైన మేరకు నియామకంతో పాటు మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, గిరిజన ప్రాంతాలలో అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని, డెంగ్యూ, మలేరియా ఇతర జ్వరాలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వాతావరణ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాతావరణ శాఖ సూచన మేరకు వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజా సంక్షేమం కోసం 3 గంటల ముందుగా బృందాలను పంపించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



ప్రజా సంక్షేమ చర్యలకు అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

**- అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులతో మాట్లాడుతూ....**

జిల్లాలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ముప్పు ఉండే ప్రాంతాల్లో ముందస్తుగా అవసరమైనంత మేరకు ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా తక్షణమే స్పందించేలా యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వర్షాలు పెరగడంతో సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున, ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృతంగా మెలకాల కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. నీటి నిల్వలు ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు తవ్వి దోమల వ్యాప్తి నివారించాలని సూచించారు. యూరియా వంటి కీలక ఎరువుల సరఫరా విషయంలో రైతులలో ఆందోళన కలగకుండా ఉండేందుకు ప్రతి ఎరువుల దుకాణం ముందు అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను ప్రదర్శించేలా స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైతే డిమాండ్‌కు అనుగుణంగా మరింత స్టాక్ కూడా సమకూర్చేందుకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, ఇరిగేషన్ ఈఈ అర్జున్ రావు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## డిగ్రీ విద్యార్థినికి స్టడీ మెటీరియల్‌ను వితరణగా అందజేసిన దాతలు

నేలకొండపల్లి, జూలై 21 ప్రభాతవార్త:



నేలకొండపల్లి గ్రామానికు చెందిన డిగ్రీ చదువుతున్న ముల్లంగి ఉమ అనే విద్యార్థిని ఆర్థిక ఇబ్బందులతో చదువు కొనసాగించలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న దాతలు వాసవి క్లబ్ రాజేశ్వరపురం అధ్యక్షురాలు కొత్త శారద, నేలకొండపల్లి గ్రామానికి చెందిన గండికోట విజయలక్ష్మి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సోమవారం సదరు విద్యార్థినికి డిగ్రీ స్టడీ మెటీరియల్ పుస్తకాలను, నోట్ బుక్స్ ను వితరణంగా అందచేసి తమ దాతృత్వాన్ని ఘనంగా చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ డిటి జి.వీరభద్రం మృతి

నేలకొండపల్లి, జూలై 21 ప్రభాతవార్త :



రిటైర్డ్ డిటి జి.వీరభద్రం (73) అనారోగ్యంతో సోమవారం ఖమ్మం నగరంలోని తన నివాసంలో మృతి చెందారు. గతంలో నేలకొండపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్.ఐ) గా జి.వీరభద్రం పనిచేశారు. ఆ తర్వాత వైరాలో డిప్యూటీ తహసిల్దార్ గా జి.వీరభద్రం పదోన్నతి పై వెళ్లి అక్కడే పదవీ విరమణ చేశారు. పదవీ విరమణ అనంతరం జి.వీరభద్రం ఖమ్మం లోని తన నివాసంలో నివసిస్తున్నారు. మృతుడు జి.వీరభద్రంకు భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. రిటైర్డ్ డిటి జి.వీరభద్రం మృతి సమాచారం తెలుసుకున్న నేలకొండపల్లికి చెందిన స్వాతంత్ర సమరయోధుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉన్నం వెంకయ్య, ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, నేలకొండపల్లి మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

## తెలగారంలో ఉచిత చేతి పంపు ప్రారంభం

తల్లాడ, జూలై 21, ప్రభాతవార్త:



మండల పరిధిలోని తెలగారం గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చేతిపంపును సోమవారం సిడిఏ కార్యదర్శి, ఏపిసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా సుమారు 80 వేల రూపాయల విలువగల ఉచిత చేతి పంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి దేవిడ్ రాజు, కల్లూరు మండల అధ్యక్షులు రెవరెండ్ తెళ్ల ఎబినేజర్, ప్రధాన కార్యదర్శి జాన్ పరంజ్యోతి, ఏపిసిసి నాయకులు నాచుముత్తి సుందర్ రాజు, తిమోతి పలువురు పాల్గొన్నారు.

# ప్రకృతి కరుణించింది.. ఈ సీజన్‌లోను మంచి ఫలితాలు సాధిస్తాం

**రైతులకు బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి, రైతు భరోసా అందించాము**

**ఖమ్మం జిల్లా బోనకల్ స్థానిక రైతు వేదిక కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**బోనకల్, ప్రభాతవార్త:**
ఈ సీజన్లోనూ ప్రకృతి మన రాష్ట్రంపై కరుణ చూపించింది.. గత సీజన్ మాదిరిగానే పెద్ద ఎత్తున ఆహార ఉత్పత్తులు సాధించి దేశంలోనే తెలంగాణ ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కాగానే రైతు భరోసా నిధులు జమ చేశాం, సీజన్ ప్రారంభంలో వర్షాలు కాస్త నెమ్మదించిన ప్రస్తుతం విస్తృతంగా వర్షపాతం నమోదవుతుంది, రైతులు పంటలపరంగా ఇబ్బంది లేదని డిప్యూటీ సీఎం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల గారు యూరియా కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం మూలంగా క్రమంగా ఆ సమస్య కూడా పరిష్కారం అవుతుందని డిప్యూటీ సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. కలెక్టర్లు జిల్లాల్లో జాగ్రత్తగా సమన్వయం చేసుకుంటే యూరియా సమస్యను అధిగమించవచ్చని డిప్యూటీ సీఎం తెలిపారు. బ్యాంకులు కూడా సకాలంలో రైతులకు వ్యవసాయ రుణాలు అందిస్తున్నాయి, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరాకు మండలాల వారిగా నిరంతరం పర్యవేక్షి స్తున్నట్లు సీఎం తెలిపారు. 10 సంవత్సరాలుగా పంపిణీకి నోచుకోని రేషన్ కార్డులు ప్రస్తుతం పెద్ద సంఖ్యలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుండడంతో సర్వత్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందుతున్నాయని తెలిపారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున కలెక్టర్లు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సందర్శించి, బీవీదీ లకు టార్గెట్లు ఫిక్స్ చేస్తే సీజనల్ వ్యాధులను అధిగమిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. నాగార్జునసాగర్ కు వరద నీరు చేరుతుంది, నాగార్జునసాగర్ కు పైన ఉన్న ప్రాజెక్టులన్ని నిండుగా ఉన్నాయని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఎప్పుడు కూడా జూలై చివర్లోనే నీటి ప్రవాహాలు కనిపిస్తాయి అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ ఆకాంక్షల మేరకు అధికారులు దృష్టి పెట్టి పనిచేస్తే మంచి ఫలితాలు సాధిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.



## బాధితులను ఆదుకుంటున్న ప్రభుత్వం

**ఎమ్మెల్యే కోరం**

**ఇల్లెందు, జులై 21, ప్రభాతవార్త:**
ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని ఆదుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 85 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.27 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య చికిత్సల అనంతరం ఆసుపత్రి ఖర్చులను సియంఆర్ఎఫ్ ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు తీసుకున్న తమ చెక్కులను బ్యాంకుల్లో వేసుకోవాలని సూచించారు. ప్రజలు ఏరి కోరి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర కాలం పూర్తి కావస్తున్నదని తెలిపారు. ఈ ఏడాదిన్నర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లులు ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు ప్రజల దరి చేరడంలో కాస్త ఆలస్యమవుతున్నదని తెలిపారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పట్టణ,మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, 24 వార్డుల ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ట్రయిల్ రన్

# 24న నిర్వహించాలి

**మంత్రి తుమ్మల**

**నేషనల్ హైవే ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు మార్పు చేయాలి**

**వెలుగుమట్ల అర్బన్ పార్కు లో సాగునీటి పైప్ లైన్ వేయాలి**

**ఖమ్మం నగరంలో రహదారుల విస్తరణ చేపట్టాలి**

**ఇళ్ళు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి**




**ఖమ్మం బ్యూరో జూలై 21, ప్రభాతవార్త:**
రఘునాధపాలెం మండలంలోని చెరువులన్నింటిని ఈనెల 24వ తేదీ న ట్రయల్ రన్ వేసి చెరువులు నీటితో నింపే లా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న పనులన్నీటిని సత్వరమే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద సబ్ స్టేషన్ నిర్మాణం కోసం యన్.పి.డి.సి.యల్ సిఎండి వరుణ్ రెడ్డి తో మాట్లాడి తక్షణమే టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. ఇరిగేషన్ అడ్వైజర్ శ్రీ పెంటా రెడ్డి గారితో మాట్లాడి ఈనెల 24వ తారీఖున ట్రయిల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పై కోడుమూరు గ్రామం వద్ద ఉన్న హై టెన్షన్ లైన్ ను తక్షణమే మార్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో డైరెక్టర్ లతా వినోదకు సూచించారు. నేషనల్ హైవే మరియు ట్రాన్స్కో అధికారులు సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో వన్యప్రాణులకు త్రాగు నీరు మరియు నర్సరీ మొక్కలకు నీటిని అందించేందుకు కొదమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి వెలుగుమట్ల అర్బన్ పార్క్ వరకు పైప్ లైన్లు వేసేలా చర్యలు తీసుకోవాలని. ఆ డిజైన్లను డీఎఫ్ఓ తో సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు. ఖమ్మం నగర సుందరీకరణ కోసం రహదారులను విస్తరించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.

వ్యవసాయ మార్కెట్ యార్డు చుట్టూ రహదారుల విస్తరణను వ్యక్తిగతంగా పరిశీలించి ఎవరినైనా గృహాలు కోల్పోతే వారికి డబల్ బెడ్రూం ఇల్లులు కానీ ఇందిరమ్మ ఇల్లు కానీ కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు అదేవిధంగా మాస్టర్ ప్లాన్ ను సత్వరమే ఆమోదం పొందేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరినారు.

## బ్రిడ్జి పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**ఇల్లందు టౌన్, జులై 21, ప్రభాతవార్త:**



పట్టణంలోని రెండో వార్డులో కాళీమాత గుడి వెనుక స్మశాన వాటికకు వెళ్లే దారిలో తాత్కాలిక ఇనుప బ్రిడ్జి, వైకుంఠధామం నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరిశీలించారు. సందర్భంగా పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ మాట్లాడారు. స్మశానానికి వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషి చేశారన్నారు. వర్షాలు కురుస్తున్నందున తక్షణమే మిగిలిపోయిన బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. గత ప్రభుత్వం వైకుంఠధామానికి రూ.30 లక్షలు కేటాయించిందన్నారు. అయితే పనులు ఇంకా పూర్తి కాలేదన్నారు. చేసిన పనులు కూడా నాసిరకంగా ఉన్నాయని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాకూబ్, సలీం, మల్లేశ్వరి, యాదగిరి, శ్యామ్, నాగరాజు, సంపత్ తదితరులు ఉన్నారు.